ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 648

Telephone: 454[illegible]

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
మూడు మాసాలకు	రు. 5-20	రు. 5-60
ఆరు మాసాలకు	„ 10-40	„ 11-20
సంవత్సరానికి	„ 20-80	„ 22-40

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక
పోస్టు బాక్సు నెం. 334, విజయవాడ-2.

సంపుటి 7 :: సంచిక 270 | విజయవాడ, ఏప్రిల్ 3, 1967 సోమవారం | 6 పేజీలు :: 12 పైసలు

ఆంధ్రప్రదేశ్‌కు మరి అయిదుగురు మంత్రులు

ఎం. సి. సుబ్బారెడ్డి, కె. వి. నారాయణరెడ్డి, ఇబ్రహీంఅలీ, వెనిగళ్ళ సత్యనారాయణ, అరిగెరామస్వామిగార్ల నియామకం

పి. సి. సి. అధ్యక్ష పదవికి శ్రీ ఏ. సి. కి కాని ఎన్నిక హోంశాఖ

మంగళవారంనాడు ప్రమాణస్వీకారం

మొత్తం 18 మందికి క్యాబినెట్ హోదా వుండగలదట



శ్రీ అరిగె రామస్వామి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 2—

రాష్ట్రంలో కొత్తగా అయిదుగురు మంత్రులను నియమిస్తున్నట్లు నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

కొత్త మంత్రులు వీరు: శ్రీ ఎ సి సుబ్బారెడ్డి శ్రీ కె వి. నారాయణరెడ్డి శ్రీ ఇబ్రహీం అలీ శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ, శ్రీ అరిగె రామస్వామి

వీరితో రాష్ట్ర మంత్రుల సంఖ్య 18 కి పెరిగింది,

కొత్త మంత్రులు అయిదుగురు మంగళవారం ఉదయం 9.30 గంటలకు ప్రమాణస్వీకారం చేస్తారు.

స్టేట్ మంత్రులకు, క్యాబినెట్ మంత్రులకు మధ్య తేడా రద్దు అవుతుంది. మొత్తం 18 మంత్రులు క్యాబినెట్ హోదాను పొందుతారు.

అసెంబ్లీ రెండు వారాల సమావేశం తర్వాత నేడు కాలవిర్జయం లేకుండా వాయిదా పడింది. అంతకు ముందు కొత్త మంత్రుల నియామకంపై ముఖ్యమంత్రి శాసన సభలో ప్రకటన చేశారు.

గవర్నర్‌తో ముఖ్యమంత్రి సమావేశం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం 10 గంటలకు రాజభవన్‌లో గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్ళను కలుసుకొన్నారు. ఆయన కొత్త మంత్రుల నియామకం గురించి గవర్నర్‌కు తెలియజేశారు.

శాసనసభలో అధికార ప్రకటన జరగడానికి ముందు సభలోను, వెలుపల కూడా తీవ్రమైన సమాలోచనలు జరిగాయి.

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు, ఇతర మంత్రివర్గ సహచరులు ముఖ్యమంత్రితో ఆయన గదిలో చర్చలు జరిపారు.

కొత్తగా మంత్రులుగా నియమితులైన అయిదుగురిలో నల్గురి పేర్లు నేడు వెలువడిన తొలి జాబితాలో ప్రచురితమయ్యాయి. హరిజనుల ప్రతినిధిగా మంత్రివర్గంలో స్థానం పొందగలిగిన ఆదిమ సభ్యుని పేరు మాత్రం నేడు సభలో ముఖ్యమంత్రి అధికార రీత్యా ప్రకటన చేసేవరకు ఇతమిత్థంగా తెలియరాలేదు.

లాబీవర్గాలు వెల్లడించిన విషయాలను బట్టి ఒక సమయంలో ఎన్నికైన గోదావరి జిల్లాలోని ఆచంట నుంచి ఎన్నికైన శ్రీ దాసరి పెరుమాళ్ళు హరిజన ప్రతినిధిగా మంత్రి కావడానికి విశేషావకాశాలు కానవచ్చాయి

కాని హరిజన ప్రతినిధిని ఎన్నుకొనే విషయంలో ముఖ్యమంత్రికి పెక్కు విజ్ఞప్తులు చేయబడ్డాయి.

తెలంగాణాకు చెందిన హరిజన శాసన సభ్యులు ముఖ్యమంత్రి వద్దకు రాయబారం వెళ్ళి ఆంధ్రకు కాకుండా తెలంగాణాకు ప్రాతినిధ్య మివ్వాలని గట్టిగా కోరారు.

ఆంధ్ర ప్రతినిధిగా శ్రీ టి. వి. రాఘవులు ఇదివరకే నానాన్ని పొందారనీ, అలాకాకుండా శ్రీ రాఘవులు కూడా పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వారేనని, కావున అదే జిల్లా నుంచి మరొకరిని మంత్రిగా నియమించడం అసమంజసమని వారు వాదించారు

ఆంధ్ర ప్రాంతంలో మొత్తం 23 రిజర్వుడు స్థానాలుంటే 12 స్థానాలు మా తమే కాంగ్రెసుకు లభించాయని. తెలంగాణాలో 17 స్థానాలుంటే 13 స్థానాలను కాంగ్రెసు గెలుచుకున్నదని. అందు చేత మంత్రి వర్గంలో తెలంగాణాకే ప్రాతినిధ్యమివ్వాలని కూడా వారు ఎట్టిపట్టారు

కాగా, సభలో కురువృద్ధుడైన శ్రీ అరిగె రామస్వామిని మంత్రివర్గంలో చేర్చుకోవాలని ముఖ్యమంత్రికి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి గట్టిగా సలహా నిచ్చినట్లు సర్వత్రా వినవచ్చింది.

శ్రీ రామస్వామి వెనుకటి హైదరాబాద్ రాష్ట్రంలో డిప్యూటి మంత్రిగా వున్నారు. ఆతర్వాత ఆయన ఎన్నడునీ అధిష్ఠించలేదు

ముఖ్యమంత్రి రాజభవన్ నుంచి తిరిగి వచ్చిన పిదప ఆయనను మరొక రాయబారం కలుసుకున్నది వారు షెడ్యూల్డు తెగలకు చెందిన వారు. శ్రీ చౌదే మల్ కాట్టను ఈ రాయబార వర్గానికి నాయకత్వం వహించారు. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఎన్నికైన షెడ్యూల్డు తెగలకు చెందిన వారు ఎనిమిది దాకా వున్నారని. మధ్య ప్రదేశ్, ఒరిసా, అస్సాం రాష్ట్రాలలో వలె ఆంధ్రలో కూడా వారికి మంత్రివర్గంలో ప్రాతినిధ్య మివ్వాలని వారు అభ్యర్థించారు.

చివరివరకు కేంద్ర ప్రభుత్వం ఉక్కు శాఖమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిని ఆయన గదిలో కలుసుకున్నప్పుడు మంత్రి వర్గంలో హరిజనప్రతినిధిగా ఎవరిని చేర్చుకోవాలన్న విషయమై తుదినిర్ణయం జరిగింది

ఈ సమావేశం నేటి మధ్యాహ్నం ఒంటి



శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి

గంటకు కొంది నిమిషాలు ముందుగా జరిగింది.

ఈ సమావేశం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీకివెళ్ళి కొత్త మంత్రుల పేర్లను ప్రకటించారు

అయిదుగురు కొత్త మంత్రులతో పాటు ఇప్పటి అయ్దురు స్టేట్ మంత్రులు కూడా మంగళవారం నాడు ప్రమాణ స్వీకారం చేస్తారు.

కొత్త మంత్రులు సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేయగలరని ఆదిలో అనుకొన్నారు. కాని ప్రమాణ స్వీకారానికి సోమవారంకంటే మంగళవారం శుభదాయకమని ఇప్పుడు అభిప్రాయపడ్డారు

కొత్త మంత్రుల జీవిత విశేషాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2— శ్రీ కె. వి. నారాయణరెడ్డి తెలంగాణాకు చెందిన సీనియర్ కాంగ్రెసు సభ్యులలో ఒకరు ఉస్మానియా యూనివర్సిటీలో లెక్చరర్ ఎదుకి రాజీనామా ఇచ్చి ఈయన రాజకీయాలలోకి వచ్చారు.

పూర్వం హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు మెదక్ జిల్లా రాజగోపాల్‌పేట నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఆదువాత జరిగిన రెండు జనరల్ ఎన్నికలలోను కరీంనగర్ జిల్లానుంచి ఇండిపెండెంటు అభ్యర్థిగా ఎన్నికయ్యారు.

1962 లో 30 మందితో యునైటెడ్ డెమోక్రాట్స్ ఫ్రంట్ సంకీర్ణ ధానినాయకుడయ్యారు. రెండు సంవత్సరాల పిమ్మట చైనా దురాక్రమణ అనంతరం ఈ వర్గం కాంగ్రెసులో లీనమైంది

గత జనరల్ ఎన్నికలలో కరీంనగర్ జిల్లా కమలాపురం నియోజకవర్గంనుంచి ఈయన ఎన్నికయ్యారు

శ్రీ నారాయణరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ సెనెట్ సభ్యులు

శ్రీ అరిగె రామస్వామి

శ్రీ అరిగె రామస్వామికూడా తెలంగాణా కాలేజీల టీచర్స్ యూనియన్ సభ్యులలో ఒకరే. ఈయన వయస్సు 80 సంవత్సరాలు ప్రథమ జనరల్ ఎన్నికలలో పూర్వం హైదరాబాద్ శాసనసభకు వికారాబాద్ రిజర్వుడు నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఈయన శాసన సభ్యుడుగానే వున్నారు (1952-57) రామకృష్ణరావు మంత్రివర్గంలో ఈయన డిప్యూటీ మంత్రిగా పనిచేశారు. గత జనరల్ ఎన్నికలలో ఈయన వికారాబాద్ రిజర్వుడు నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఈయన ప్రసిద్ధ సంఘసేవా పరాయణుడు.

మహమ్మద్ ఇబ్రహీంఅలీ

మహమ్మద్ ఇబ్రహీం అలీ మహబూబ్ నగర్ జిల్లాకు చెందినవారు. న్యాయవాది. మొన్నటి ఎన్నికలలో ప్రప్రథమంగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

వెనిగళ్ళ సత్యనారాయణ

గత కొద్ది సంవత్సరాల నుంచి శాసన మండలి సభ్యుడు. దాలాకాలం నుంచి గుంటూరు జిల్లా కాంగ్రెసులో ప్రముఖుడుగా వుంటున్నారు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు పదవికి కూడా నిర్వహించారు.

నూతన మంత్రుల నియామకంతో అసెంబ్లీ నుంచి 13 మంది మంత్రులు, శాసనమండలినుంచి నలుగురు మంత్రి వర్గంలోకి తీసుకోబడ్డారు.

నిరవధికంగా అసెంబ్లీ వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 2— ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు నిరవధికంగా వాయిదా పడింది.

అంతకు ముందు పరిపాలన సంస్కరణల సంఘం నివేదికపై చర్చ కొనసాగింది.

మంత్రివర్గ విస్తరణపై ముఖ్యమంత్రి అధికార ప్రకటనకూడా చేశారు.

కమిటీ నివేదికపై జరుగుతున్న చర్చలో ఉత్సాహం కలిగించుకొని ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు

పరిపాలన సంస్కరణల కమిటీ సభ్యులుగా వున్న రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు సభలో జరిగిన చర్చ దృష్ట్యా కమిటీ సిఫారసులను మంత్రివర్గం పరిశీలించగలదని చెప్పారు.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 2—

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ కాకాని వెంకటరత్నం నేటి మధ్యాహ్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పి. సి. సి. అధ్యక్షపదవికి శ్రీ కాకాని వెంకటరత్నం పేరును శ్రీ వి. బి. రాజు ప్రతిపాదించగా శ్రీ కె. విజయభాస్కరరెడ్డి బలపరచారు.

తన రాజీనామాను ఆమోదించాలని సభ్యులకు శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తి చేసిన వెంటనే పి. సి. సి. అధ్యక్ష పదవికి శ్రీ కాకాని పేరును శ్రీ రాజు ప్రతిపాదించడం జరిగింది.

కాంగ్రెసు సంస్థ ఎన్నికలు జరిగేంత వరకు గల కాలానికి పి. సి. సి. అధ్యక్షుడుగా శ్రీ కాకాని ఎన్నికయ్యారు.

కాకానికి ముఖ్యమంత్రి అభినందన

పి.సి.సి. అధ్యక్ష పదవికి ఎన్నికైనందుకు శ్రీ కాకాని వెంకటరత్నంను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు అభినందించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీల మధ్య సమన్వయ అవగాహన సమిష్టి కార్యక్రమం, సమిష్టి నిర్వహణ చాలా అవసరమని అన్నారు.

"సంఘానికి అండగా ఉండేది కాంగ్రెసు సంఘ అవసరాలు తీరేది కాంగ్రెసు ప్రభుత్వం. ప్రజలన్నది గ్రహించి పనాడైతే కాంగ్రెసువారు వ్యవహరించడం మానేస్తారో అనాడే వారు దెబ్బతినిపోతారు" అని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

అభివృద్ధి కార్యక్రమాలకన్న ప్రజలకు మానసిక సంతృప్తిని కాంగ్రెసు ప్రభుత్వం ఇస్తున్నదనీ. అందువల్ల కాంగ్రెసు అంత ప్రాధాన్యాన్ని సంపాదించినదని అన్నారు. "మన కార్యక్రమాల కంటే. మన నడత వల్ల ముఖ్యంగా ప్రజలకు మానసిక సంతృప్తి కలుగుతుంది" అని ముఖ్యమంత్రి పేర్కొనారు.



శ్రీ కాకాని వెంకటరత్నం

హైదరాబాద్, ఏప్రిల్ 2—

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి హోంశాఖ, శ్రీ కె. వి. నారాయణ రెడ్డికి ప్లానింగ్ వాణిజ్య పన్నుల శాఖను యిస్తారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణకు లైజ్, మద్యనిషేధం, శ్రీ ఇబ్రహీం అలీకి న్యాయ, లా శాఖలు ఇస్తారట.

శ్రీ రామలింగరాజుకు ఎండోమెంట్స్ శాఖ ఇచ్చి, శ్రీ పి. వి. నరసింహారావుకు ఆరోగ్య-వైద్యశాఖలు ఇస్తారని తెలుస్తున్నది.

శ్రీ టి. వి. రాఘవులుకు విద్యా శాఖను, శ్రీ అరిగె రామస్వామికి సాంఘిక సంక్షేమ శాఖలను ఇస్తారు

శ్రీ చరణ్ సింగ్‌కు యు. పి. గవర్నర్ ఆహ్వానం

నేడే ప్రమాణ స్వీకారం: బుధవారం వరకు 15 మంది మంత్రుల జాబితా సమర్పణ

లక్నో, ఏప్రిల్ 2—

యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఎన్నికయిన శ్రీ చరణ్‌సింగ్‌ను యు పి లో మంత్రివర్గ నిర్మాణానికై గవర్నర్ శ్రీ విశ్వనాథదాస్ ఆహ్వానించారు.

కొత్త మంత్రి మండలి సభ్యుల జాబితా త్వరలోనే అందజేయగలనని శ్రీ చరణ్‌సింగ్‌ను కోరారు. శ్రీ అబ్దుల్ మజీద్ గవర్నర్ శ్రీ చరణ్‌సింగ్‌ను కొద్దిసేపు మాట్లాడారు.

యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీలోని వివిధ వర్గాల నాయకులు గవర్నర్‌ను కలసి చరణ్ సింగ్ తమ ఐక్య పక్షనాయకుడని నిరమైన ప్రభుత్వాన్ని ఆయన ఏర్పాటు చేయగలిగిందని తెలిపారు.

గవర్నర్‌ను కలసినవారు శ్రీ పీతాంబర్ దాస్, శ్రీ జి. ఆర్. తల్వాహిన్, శ్రీ టి. ప్రసాద్ (ఆల్ ఇండియా జనసంఘం నాయకులు) శ్రీ రామ్ చరణ్ పటేల్ (తిరుగుబాటు కాంగ్రెస్) శ్రీ జార్ ఖందేహరాయి (అతివాద కమ్యూనిస్టు) శ్రీ ఉగ్రసేన్ (ఎస్.ఎస్.పి.) శ్రీ షరా హుసేన్ (అతివాద కమ్యూనిస్టు) శ్రీ హరిశ్చంద్ర సింగ్ (ఇం) శ్రీ అబ్దుల్ అమ్మద్ (స్వతంత్ర) శ్రీ అబ్దుల్ అమ్మద్ (రిపబ్లికన్).

శ్రీ సి. బి. గుప్తా నాయకత్వంలో 19 రోజులు అధికారంలో ఉన్న ప్రభుత్వం పతనమవడంతో గవర్నర్ శ్రీ చరణ్ సింగ్‌ను కొత్త ప్రభుత్వం ఏర్పడ వలసినదిగా ఆహ్వానించారు.

శ్రీ చరణ్‌సింగ్ రేపు ఉదయం తొమ్మిది గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తారు. బుధవారంనాడు తమ మంత్రి మండలి సభ్యుల జాబితాను అంద చేస్తామని తమ మంత్రి మండలిలో దాదాపు 15 మంది మంత్రులు ఉంటారని ఆయన తెలిపారు.

ఇండియా ఎగుమతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2. రూపాయి విలువ తగ్గించిన తర్వాత 1966 జూన్ - డిసెంబర్ మాసాలలో ఇండియా ఎగుమతులు 1965లో అదేకాలంతో పోలిస్తే 12.9 కోటి డాలర్ల మేరకు తగినవి

అదేకాలంలో దిగుమతులు 35.15 కోట్ల డాలర్లు మేరకు గిరవి

ముఖ్యవిషయం

అనివార్య కారణంముల వల్ల ఇందరు శ్రీ దుర్గాసుహాల్‌లో ప్రదర్శన ఆగిపోయి మరల "సర్దోషి" చిత్రము ప్రదర్శింపబడుతుంది

వీనులకు విందైన సంగీతం

పుష్పగిరి కథ

రస పుష్పగిరి సన్నివేశాలతో అందరిచే ఉత్తమ చిత్రముగా గౌరవింపబడుతున్న నిరోషి చిత్రం ఆంధ్రప్రదేశ్ అన్ని ఖ్యాతి కేంద్రాలలో నేడే తప్పక చూడండి!

గౌతమి రిలీజు

ది ఆంధ్రా హ్యాండ్‌లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
విజయవాడ-3

సర్వసభ్య సమావేశం నోటీసు

ది ఆంధ్రా హ్యాండ్‌లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సరి సభ్య సమావేశం 17-4-1967 సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ, గాంధీనగర్‌లోని శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం భవనంలో జరుగును ఈ సంఘం యొక్క కొన్ని బైలాలకు సవరణలు జరుపుట. ఇతర నిపుణములు చర్చింపబడును

పై సభలో అర్థంలో సమావేశానికి హాజరు కావల్సిందిగా కోరుచున్నాము.

విజయవాడ 1-4-67. జి. సూర్యం, బిజినెస్ మేనేజరు

ఇండియాకు ఆహార ధాన్యాల సహాయం

అదనంగా 30 లక్షల టన్నులను సరఫరా చేసే ప్రతిపాదనకు జాన్సన్ ఆమోదముద్ర

జాన్సన్ సిటీ ఏప్రిల్ 2—

అమెరికానుంచి ఇండియాకు అదనంగా 30 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సరఫరా చేయాలన్న నిర్ణయాన్ని చట్టంబద్ధం చేస్తున్న పార్లమెంట్ తీర్మానంపై విస్ప్రెసిడెంట్ జాన్సన్ ఆమోద ముద్ర పడింది

ఇండియా తన ఆహార అత్యవసరాలను నెరవేర్చుకొనడంలో తొడ్పడే దృష్టితో అమెరికా ప్రభుత్వం ఈ చర్యకై కొన్నది

ఇండియా అవసరాలను అమెరికా ఒక్కటే తీర్చజాలదని ప్రెసిడెంట్ జాన్సన్ పేర్కొన్నారు.

ముందటి ఆహార ధాన్యాలు మిగులు గాగల ఇతర దేశాలు ఇండియాకు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇండియాకు అమెరికా చేసిన కొత్త వాగ్దానం నెరవేరడం ఇతర దేశాలు తమ వంతు ప్రకారం ఆహార ధాన్యాలను సహాయం చేయడంపై ఆధారపడి వుంటుంది.

ప్రెసిడెంట్ జాన్సన్ తన ప్రకటనలో ఇలా అన్నారు:.

"ఆర్థికపరమైన భారాలకు అవధులు లేవు దానికి సిద్ధాంత విభేదాలు లేవు. ఈ విషయం అందరికీ సువిదితం. దానితో ఏ ఒక్కడు విభేదించడాండు."

కరెన్సీ నోటుమీద 14 భాషల ముద్రణ

హైదరాబాద్, ఏప్రిల్ 2— ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి కరెన్సీ నోట్లపై 14 భాషలలో ముద్రణ సాధ్యం కాదని తెలియజేశారు.

శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు అడిగిన వేరొక ప్రశ్నకు సమాధానమిస్తూ. దేశంలోని 14 భాషలను నాణాల మీదనైనా, కరెన్సీ నోట్లమీదనైనా ముద్రించడం సాధ్యంకాదని అయన అన్నారు.

నిజామాబాద్‌లో హోలీ

నిజామాబాద్ ఏప్రిల్ 1—

నిజామాబాద్‌లో నెలకొనివున్న ఇరవై పూరిత పరిస్థితుల దృష్ట్యా, నిజామాబాద్ హోలీ వేడుకలు నిషేధించారని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ బద్రివిశాల్ పిట్టికి తెలియజేశారు.

ప్రాంతీయ సంఘం అధ్యక్షత

శ్రీ జె. చొక్కారావు, లక్ష్మీరెడ్డి అభ్యర్థిత్వాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2— ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కమిటీ అధ్యక్ష పదవికి శ్రీ టి. లక్ష్మీరెడ్డి నామినేషన్లను ప్రతిపక్షాల తరఫున వేశారు.

కాంగ్రెసు పక్షాన ఈ స్థానానికి శ్రీ జె. చొక్కారావు నిలబడుతున్నారు. శ్రీ జంగారెడ్డి (జనసంఘం) శ్రీ లక్ష్మీరెడ్డి పేరును ప్రతిపాదించగా శ్రీ బద్రి విశాల్ పిట్టి (ఎస్.ఎస్.పి) బలపరచారు.

రేపు సాయంత్రం ఈ ఎన్నిక జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

పాఠకులకు సుప్రసిద్ధ రచయిత శ్రీ బుచ్చిబాబు కానుక

"నా అంతరంగ కథనం"

ప్రథమ సంచిక : ప్లవంగ ఉగాదినాడు

1987 ఏప్రిల్ 3 సోమవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ నవమి
నవమి రా॥ 6.51 ఉత్తరాషాఢ రా॥ 11 0
వర్జ్యం ఉ॥ 6.38 నుంచి 8.14 వరకు
.. తె॥ 2.10 .. 4.50 ..

1967 ఏప్రిల్ 4 మంగళవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ దశమి
దశమి రా॥ 7.18 శ్రవణం: రా॥ 12.11
వర్జ్యం: తె॥ 4.22 నుంచి

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

యు. పి. కాంగ్రెసు ప్రభుత్వ పతనం

యు. పి లో కాంగ్రెసు ప్రభుత్వ పతనానికి కన్నీరు కార్చ నక్కరలేదు ఆ రాష్ట్రప్రజలు కాంగ్రెసుపట్ల చాలావరకు ప్రేమాభిమానాలను, భక్తి విశ్వాసాలను కోల్పోయినందునే ఇదివరకటి ఎన్నికలలో వలె మొన్న జరిగిన వాటిలో వారు దానికి పూర్తి మెజారిటీని కట్టబెట్టలేదు అయినప్పుడు కాంగ్రెసు ఎవరివో కొందరని, కూడగట్టుకుని మంత్రివర్గాన్ని నిర్మించి వుండవలసిందే కాదు

అయితే, ఆ రాష్ట్రానికి చెందిన ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ చంద్రభాను గుప్తకు కామరాజ్ పథకంకింద ముఖ్యమంత్రి పదవి పోయినప్పటినుంచి కంటికి నిద్ర దూరమైంది; అన్న హితవు తప్పింది; బతుకు భారమైపోయింది తిరిగి ఆ పదవికి ఎలా రావడం—ఎంత త్వరగా రావడం—ఇది తప్ప అయనకు మరొక ధ్యాస లేకుండా పోయింది ఈ తపన కారణంగానే "దేవతలు నడయాడడానికి సంకోచించే ప్రదేశంలో మూర్ఖులు పరుగులు తీస్తా"రన్న సూక్తిని ఆయన నిజం చేశారు.

పదవి లేకపోయినంత మాత్రాన ప్రాణాలు పోవు, కాబట్టి, ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెసు పూర్తిగా సంపాదించుకొనగలవరకు శ్రీ గుప్త వేచివుండవలసింది ఈ పని చేయలేదు కాబట్టే, నిన్న లక్నోలో "శ్రీ సి బి గుప్తా హాయ్, హాయ్" అనే ప్రజానినాదాలను తాను వినవలసి వచ్చింది.

ఒక్క శ్రీ గుప్తాలోనే కాక, పెక్కుమంది కాంగ్రెసు వాదులలో ఈ పదవీ వ్యామోహం విపరీతంగా కానవస్తున్నది. ఉదాహరణకు శ్రీ గుప్త మంత్రివర్గ పతనానికి కారణభూతుడైన శ్రీ చరణ్‌సింగ్‌నే చూడండి కాంగ్రెసు నుంచి రాజీనామా చేయడానికి, జనకాంగ్రెస్‌ను స్థాపించడానికి మంత్రివర్గానికి వ్యతిరేకంగా నిన్న వోటుచేయడానికి ఆహారధాన్యాల అధికధరలు మొదలగునవి. కాంగ్రెసు వాదులలో అవినీతిపరు కు ఎన్నో కారణాలను అయన ఏకరవు పెట్టినారనుకోండి కాని తనకు, తన సన్నిహిత మిత్రులు మరి కొందరికి శ్రీ గుప్త మంత్రివర్గంలో స్థానం లభించి వుంటే ఆయన కంటిలో అధికధరలు, అవినీతి మొదలగు లోపాలు ఎంతవరకు దూరేవో అనుమానమే!

హరియానాలో వలె ఉత్తరప్రదేశ్‌లోకూడా కాంగ్రెసు మంత్రివర్గ పతనానికి మూలం మంత్రి పదవులు లభించని కాంగ్రెసు వాదులు ఎదురు తిరగడమే! అక్కడ శ్రీ బి డి శర్మవలె, ఇక్కడ శ్రీ సి బి గుప్త కాంగ్రెసులోని తన ప్రత్యర్థివర్గాన్ని నిర్లక్ష్యం చేసినందున ఉత్తరయుల మంత్రివర్గాలు మోన్నాళ్ళ ముద్దుగా పరిణమించాయి వీరిద్దరి విషాదానుభవాన్ని గమనించనందువల్ల, కాబోలు, తక్కిన కాంగ్రెసు ముఖ్యమంత్రులు తమ ప్రత్యర్థివర్గాలను దగ్గరికి తీయడంపట్ల కొత్తగా కొంత శ్రద్ధ చూపుతున్నారు!

పార్టీలోని వీరికలు లేకుండా తీసుకొనడంద్వా ఇప్పటి కాంగ్రెసు ముఖ్యమంత్రులు తమ ప్రభుత్వాలను పదిలపరచుకొనిడంకంటే కూడా ముఖ్యమైన విషయం మరొకటి వున్నది. అది — దాదాపు పూర్తిగా మటగలసి పోయిన కాంగ్రెసు పేరు ప్రతిష్ఠలకు తిరిగి ప్రాణంపోయడం! సద్వర్తనద్వారా, సుపరిపాలనద్వారా ఈ పని చేయకపోతే, మొన్నటి జనరల్ ఎన్నికలలో కొంతవరకు పట్టిలో పూడ్చిన కాంగ్రెసును రేపటి ఎన్నికలలో ప్రజలు పూర్తిగా పూడ్చిపెట్టగలరు!

రాజధానిలో....

ఆంధ్ర అసెంబ్లీలో కొత్త మంత్రులు, కొత్త సభ్యులు

కొత్త శాసనసభ సమావేశమైంది.

కొత్త మంత్రివరం. కొత్త బడ్జెట్.

ప్రభుత్వ విధానాలలో ఏమీ తేడాలేదు అంతా "ఓల్డువైన్ ఇన్ న్యూబాటిల్స్" అని ఒక ప్రతిపక్ష సభ్యుని విమర్శ.

"అధ్యక్ష! ఓల్డువైన్ రుచి ప్రసిద్ధి. బహుశః ఆ రుచి ఆ సభ్యుడిరుగక పోవచ్చు అని ముఖ్యమంత్రిగారి సమాధానం.

ఏమియైతేనేం - కొత్త శాసనసభ కిటంగానే కొత్తదనాన్ని అనేకవిధాల స్ఫురింపచేస్తోంది

"బ్రహ్మానందభరితంగా శాసనసభ ప్రారంభమైంది" అంటూ తమ పుస్తకాన్ని డాక్టర్ టి. వి. యస్, చలపతిరావుగారు ప్రారంభించారు.

"పార్టీబయట, లోపల తీవ్రంగా పోరాడి గెలుపు సాధించి పదవి చేబట్టారు శ్రీ బ్రహ్మానందరెడ్డి" అంటూ ముఖ్యమంత్రిని అభినందించారు శ్రీ చలపతిరావు.

అందుకే, పాత ముఖ్యమంత్రే మళ్ళీ ముఖ్యమంత్రిపదవిని చేబట్టినా, అయన ఎక్కడ పాతదనం కనిపించకుండా, విందైన కొత్తదనం ఉత్సాహంగా పొంగుకొస్తోంది. కొత్తతేజం; కొత్తధీమా, ఇంకా ఇంకా కొత్తదనం అనేక ధాల అయనలో నుంచి బయటికి తీసుకువస్తోంది.

కొత్త శాసనసభలో కాంగ్రెసుకు పూర్తి మెజారిటీ లభించడమే కాకుండా, ఆ పార్టీలో నుంచి ఎవరైన అసమ్మతి (చందిన) వారంటారు. ఆ పార్టీని కాదని ప్రతిపక్షాలలో కలిసినోయినా ఎవరుంటి ఇబ్బందీ రాకుండా, వారి బదులు కాంగ్రెసు పార్టీలో గణక్కున చేరడానికి సిద్ధంగా వుండ ఇండిపెండెంట్లను శ్రీ బ్రహ్మానందరెడ్డి తన దగ్గరే సిద్ధవరచి వుంచారు.

అందుకే అయనలో అ కొత్త ధీమా ఉత్సాహంగా పొంగుకు వస్తోంది. ముందే మాట చేశాను

పాత మంత్రివరం స్థానంలో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఏర్పరచుకున్న కొత్త మంత్రివరం అనేక విధాల కొత్తగా వుంది.

శ్రీ తిమ్మారెడ్డి; వి. బి. రాజు, శ్రీ జె. వి. నరసింగరావు, శ్రీ సిద్దారెడ్డి, శ్రీ నీలయ్య, వ్యక్త రెడ్డి, శ్రీ రామలింగరాజు కొత్త మంత్రులు. వీరికితోడుగా, ఉపముఖ్యమంత్రి పదవి పూర్తి అయిన తరువాత, శాసనపక్షాలు లేకుపోతాయి పరిశీలించి మరికొందరు కొత్త మంత్రులను ముఖ్యమంత్రి ఎన్నుకుంటారని కూడా వింటున్నాం.

కొత్త సమస్య

కొత్త మంత్రి వర్గానికి, కొత్త శాసనసభకు అనేకం కొత్త సమస్య లెదురవుతున్నాయి.

రాష్ట్రంలో ఆర్థిక వనరులు (భూమిశిస్తు) పడిపోవడం అందుకుగాను వత్యామ్నాయంగా కొత్త వనరులను యేర్పరచుకొనడానికి ప్రయత్నాలు, పొదుపు పథకాలు, అందుకనవసరమైన రిక్రూట్‌మెంట్ వగైరా వగైరా కొత్త సమస్యల గురించి మంత్రులు యీరోజు పెడుతం. వాటిని బండిస్తూ ప్రతిపక్షాలు వున్యాసాలివ్వడం

— కొత్త శాసనసభ సమావేశాలు చాలా సరూపంగా ప్రారంభమైనాయి.

ప్రతిపక్షాలలో జనకాంగ్రెసే యేర్పడింది.

దానికి నాయకులు శ్రీ రామనాథం, శ్రీ రత్న సభాపతి, ఏదో సాధించవలసిన ఉత్సాహంతో పడే కాంగ్రెసుయేతర అంతా ఇంతా కాదు

జనకాంగ్రెస్‌లో సభ్యులుగా చేరకుండా నయానా భయానా కొందరు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నా గట్టిగా నిలబడి గట్టిగా నిలబడగలిగిన ఇరవై ఇదరు సభ్యులను ఆనకాం గెసు సభ్యులుగా నిలబెట్టిన ఘనత శ్రీ రామనాథానికి, శ్రీ రత్న సభాపతికి దక్కుతుంది.

అధ్యక్ష! తమ దయవల్ల రెండు కొత్త పార్టీల వారు శాసన సభలో ప్రవేశించారు" అన్నారు శ్రీ పోతుల గున్నయ్య

ఆ కొత్త పార్టీలు జనసంఘ్, రిపబ్లికన్

ఈ రెండు పార్టీలు శాసనసభలో ప్రవేశించడానికి సభాధ్యక్షులు శ్రీ సుబ్బారెడ్డిగారి దయే అన్నది శ్రీ గున్నయ్యగారి తాత్పర్యం కాదు.

"అధ్యక్షుడు దయ" అన్నది శ్రీ గున్నయ్యగారి పూర్వ పదాచు

ఏది యేమైనా జనసంఘ్ రిపబ్లికన్ పార్టీలు శాసన సభలో ప్రవేశించడం ఒక విశేషమే.

ఆ దులో జనసంఘ్ నాయకుడు శ్రీ మాధవరావు కూలంకషంగా వాదించే న్యాయవాది. గట్టిగా నిలబడగలిగిన వ్యక్తిత్వం.

రిపబ్లికన్ నాయకురాలు శ్రీమతి ఉషాబాయి చిరకాలంగా ఎని ఉన్నున్న తెలంగాణా రాజకీయ నాయకురాలు,

శేరు పిండి లేదు, మూడు వీశెల పూరీలు చేస్తామని పొయ్యి అంటించు కూర్చుంటే, దేశంలాంటి ఆహారగతి దగడాన్నుతుందో మీకే తెలుసు అధ్యక్ష! ఇదే కాంగ్రెసువారి అర్థిక విధానం. ఇవి వారు చేసుకునే ప్రణాళికలు" అంటూ పూటగా వున్యాసం చదువు శ్రీ గొట్టిముక్కల గారి అలవాటు.

అది అయనకు అలవాటే అనడం కూడా ప్రభుత్వానికి ఒక పరిపాటి. ఈ పరిపాటే గత ఎదేళ్లుగా సాగుతూ వస్తోంది.

కాని, శ్రీ లద్దన్నగారు ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షనాయకుడు. స్వతంత్రపార్టీ బలం శాసనసభలో పెరిగింది.

శ్రీ లద్దన్నగారు ఒక "అధాం"టీతో మాట్లాడతారు. సరళమైన తెలుగు నుడికారం అయన మాటల్లో తక్కువ హేళనతో, హాస్యంతో గంతులేస్తుంది.

కంఠశోష

శ్రీ వావిలాలది కంఠశోష పెగాని, ప్రభుత్వం ఏమైనా వినిపించుకుంటేగా-అనేది లాబీల్లో వినిపించే మాట.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సమస్యలలో సతమతమైపోయి కాగిపోయి, కుచించుకుపోతూ వున్నారా అనిపిస్తుంది. అయనను చూస్తుంటే ఎడారి వోరుగాలికి ఎదురించి నిలబడే వేపచెట్టు జ్ఞాపకం వస్తుంది.

"నేను చెప్పేది వాళ్ళు వింటున్నారనకోడం. వింటారని కూడా కాదు ప్రజలు వింటున్నారు. వింటారు. వినే అలవాటైతారనేదే నా నమ్మకం". అంటారు.

ఒక్క వావిలాల ఒక్క వెయ్యిమంది పెట్టంపే అతనియోక్తి కానేకాదు.

మొండిమనిషి

మరొకయోధుడు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు "మొండిమనిషి" అంటారు కొందరు కోపంగా విజంగానే అయినకా మొండితనం లేకపోతే అలా నిలబడిలేదేమో అనిపిస్తుంది అయినా ఆయన మాటల్లోని మెత్తదనం, సూటిదనం అలా అనిపించవు. పదేళ్ళ తరువాత మళ్ళీ శాసన సభలో ప్రవేశిస్తున్నారు.

శ్రీ నాగిరెడ్డి సరే సరి. అయన ఒక ఇంధూమూరుతం.

శాసనసభలో మితవాదుల నాయకుడు శ్రీ స్వర్ణ వేమయ్య.

కాంగ్రెసు సభ్యులందరికీ ముఖ్యంగా చెప్పుకోవలసినవారు శ్రీ పానుగంటి పిచ్చయ్య.

"కొల్లాయి కట్టితేనేమి మన గాంధి
మాలధై తిరిగితేనేమి మన గాంధి"

అన్న పదం శ్రీ పిచ్చయ్యగారికి అక్షరాలా వర్తిస్తుంది.

గాంధీగారు చచ్చిపోయినా, పూర్వకాలపు కాంగ్రెస్ క్రమంగా చచ్చిపోతూ వున్నా శ్రీ పిచ్చయ్య ఇంకా గాంధేయుడే

కొలాయి కట్టుకుని, గొంగళి కప్పుకుని, ముండనం చేసిన శిరస్సుతో పాలకంచ బియ్యం జాకట్టులో ఎన్నుకోబడి శాసనసభలో శ్రీ పిచ్చయ్యగారు ప్రవేశించారు.

ఎందుకో గొంగడి కప్పుకోవటాన్ని తీసేసి రాకూడదూ! అ టూ తెల్లగా చలవచేసిన పొందూరు ఖద్దరు ధరించి కాంగ్రెసు సభ్యుడు శ్రీ పిచ్చయ్యగారిని ప్రశ్నించాడు.

శ్రీ పిచ్చయ్య నవ్వుకున్నారు.

కాంగ్రెసు బట్టుడే తనను అలా ప్రశ్నించడ తో అయనకు నవ్వొచ్చింది.

తాను కోయవాడు కాకపోయినా కోయల మధ్య తిరిగి, కోయలలో కోయగా, వారి పెద్దగా, పేద కుడుగా వాల్వంద సీమలో జీవితం గడుపుతున్న గాంధేయుడు శ్రీ పిచ్చయ్య

దగిరాం గోపాలకృష్ణయ్యగారి రామదండులో చేరిపోయి, ముప్పు గ్రామాల పటేల్లారిగిరిని వదలుకుని ప్రజాసేవకు జీవితాన్ని అంకితమిచ్చిన వ్యక్తి అయ.

ఎన్నాళ్ళకు శాసనసభలో ఒక కొత్తవ్యక్తి కనిపించాడు!

ప్రొద్దునే లేచి, స్నానం చేసి భగవద్గీత పారాయణ చయ్యందే అయన ఏవని చేయడు.

ముప్పైయేళ్ళ నుంచి చదువుకుంటున్న తన భగవద్గీతతో పాటు, తన చేతి సంచీ, కొల్లాయి బట్టలు. డబ్బు మొన్న అయన హైదరాబాద్ వస్తుంటే ఎవరో రైల్లో కాజేశారు.

హైదరాబాదు వచ్చి ఎవరో దబ్బిస్తే భగవద్గీత కొనుక్కొని పారాయణ చేసిన తరువాతగాని శ్రీ పిచ్చయ్య అన్నం తినలేదట.

గొంగడి కప్పుకుంటే, శక్తి పెరుగుతుందట. అంటురోగాలు శరీరానికి అంటవట.....!

కాంగ్రెసుకు మిగిలిండ ఒక్క కాంగ్రెసు జండా మాత్రమే అంటారు శ్రీ పిచ్చయ్య

కాంగ్రెసుకు పునర్జీవం కల్పించాలి అనేది అయన ఆశయం.

కొత్త శాసనసభ సంగల్లాడుతూ ప్రారంభమైంది.

మంత్రులు కావలసినవాళ్ళు, మంత్రులు కాలేని వాళ్ళు మంత్రులవలసినవాళ్ళు హడావిడిగా లాబీల్లో తిరుగుతున్నారు.

వచ్చే వర్షాకాలపు సమావేశం నాటికిగాని ఈ వేడి తగ్గదు

కొత్తదనం మాత్రం చాలా నిండుగానే ప్రారంభమైంది.

—సుబ్బారావు

సంకర మొక్కజొన్న— రైతులకు కొన్ని ముఖ్యమైన సూచనలు

గత మాసంలో ఎన్నికలు పూర్తయి పరిణామాలు వెలువడ్డాయి, ఎన్నికల పరిణామాలలో కొంతమంది ఆశించినట్టుగా, కొంత మంది ఆశించనట్టుగా వున్నాయి. అందరికీ మించి కొన్ని పార్టీలు ఎక్కువ సీట్లు గెల్చి అందలమెక్కాయి మరి కొన్ని పార్టీలు అవి కొనట్టుగా బోల్లాలు కొట్టాయి. ఈ ఎన్నికల పూడవుతలో మా "అడ్డుమగ" పార్టీని మరచిపోవద్దని గతంలో విన్నవించాం తదనుగుణంగానే ఉత్పత్తిదారులు

ఒక ప్రక్కన ఎలక్షన్‌లో తిరుగుతూ కూడా రెండో ప్రక్కన మా పార్టీ అడేశానుసారం పరిపక్వ సంకర మొక్కజొన్న పై శ్రద్ధ వహించి కృషి చేశారు. ఆ విధంగా మా పార్టీ ఎన్నికలపట్టు సంపాదించుకొనగలిగింది. అందుకు వారికి మా హృత్పూర్వక ధన్యవాదాలు. ఏ కొద్దిమందో మా పార్టీపట్ల శద్ధ వహించలేదు. మేము చెప్పింది "చదివానికి శంఖం" వలే అయింది. అందుచేత వారికి దిపక్షిత్తులు కూడా దక్కలేదు. అయినా పరవాలేదు మరో అవకాశం యిస్తున్నాం వెనుకటినే ఈ సందర్భంలో యిచ్చిన సలహాలు పాటించినట్టయితే వారికి కనీసం "రివాజిట్లు" తిరిగి రాబడ్డకో గడుగుతారు. అందుకు హామీ యివ్వడానికి మాకు ధైర్యంవుంది

ఫిబ్రవరి మొదటి వారం, నాటిన మొలకలు అడి మొక్కలు పూతకు అక్కడక్కడ రావడంకద్దు. కాని చాలామంది మగ పూతకు కూడా రావడంలేదు. అలాంటప్పుడు అడి మొక్కలు పూతకు రావడంలేదు. అలాంటప్పుడు మగ మొక్కలు పూతకొచ్చేవరకు అడి మొక్కల పూరి (కంబుల) మీద పేయాలి అలా చేసినపుడు అడిమొక్కలు మరింత దుబ్బుచేయడానికి వీలు ఏర్పడుతుంది. ముందుగా పెరిగి వచ్చే అడిమొక్కలు, వెనుకనుండిన మగ మొక్కలను కత్తిరించుకొనాలంటే రెండూ పూతకి ఒకేకాలంలో వచ్చేట్టు చేయాలంటే వెనుకవుండే మగ మొక్కల పరుసలపై యూరియా (ఒక పౌను) ఎంబడార (ఒక పౌను) లను 40 గాళ్లన్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఆ విధంగా నాటుగులేక యిదురోజుల తర్వాత అవసరమైతే మరొకసారి పిచికారీ చేయాలి. ఆ విధంగా మగమొక్కలకు తిండి ఎక్కువ పెడితే పూతకు వచ్చి మంచి ఏపుగా పెరిగి వెంటనే అక్కడకు వస్తాయి. అప్పుడు అడి పూత గర్భధారణ జరుగుతుంది. ఈవిధంగా చేయకపోతే అడి మొక్కలకు, మగమొక్కలకు ఎక్కడా లంగరు తుదరక, ముందుగా వచ్చే అడికంకులు వట్టిపోవుట జరుగుతుంది పైన వివరించిన ప్రకారం "అడ-మగ" మొక్కలకు మీద పండ్రాం మేస్తూరండి పుణ్యంతో పాటు లాభంకూడా పొందుతారని ఆశిస్తున్నాం.

పెక్కుమంది ఉత్పత్తిదారులు "పైపాటు-అంతరకృషి" విషయంలో అంత శ్రద్ధ వహించట్లేదు చెప్పడానికి చింతిస్తున్నాం. అనేకవోట్ల కలువు మొక్కలు విపరీతంగా పెరిగి, మొక్కలమీద దిగ తొక్కివేస్తున్నాయి. ఈ మాదిరిగా పైన మొక్కలకు బదులు కలువు మొక్కలకు పెంచడానికి ఉత్సాహపడుతున్న వీళ్ళోత్పత్తిదారులకు హెచ్చరిక ఏమంటే వారికి పంట దిగుబడి దాదాపు తక్కువగా వస్తుంది. ఆ విధంగా (లాభంకంటె నూనం) ఎక్కువవుతుంది. గూబమీ కావాలంటే-వరికిమేమేమి చెప్పేదే లేదు ఇక (లాభం) కావాలంటే వారికి-మా ఈక్రింది సలహా వినికివస్తుందని ఆశిస్తున్నాం—

కలువు ఏదో విధాన పూర్తిగా తీసివేయాలి. అందుకు సాళ్ళమధ్య దున్నబోదెలు పారలతో సరిచేసినట్టయిన సరిపోతుంది. ఆ విధంగా పైపాటు చేయబడేమేగాక, కలువు మొక్కలు నాశనం కావడం, పైపెట్టు పీటిపారుదల తక్కువగా సాగిపోవుటకు విలుగా బోదెను ఏర్పాటుచేయడం జరుగుతుంది, ఈ విధంగా ఒక్క దెబ్బకో రెండు పిట్టలను కాదు మూడు పిట్టలను కొట వచ్చు ఇందుకు మీకు ఎకరానికి సాధారణంగా 50 రూపాయల కంటే ఎక్కువ కాదు. 50 రూపాయల ఖర్చు అంటే సుమారు ఎనిమిదిన్నర కిలోలకుగాను మేమా మీకు చెల్లించ దబ్బు ఈ పద్ధతిగా చేసినప్పుడు-పైరు బాగా దుబ్బు చేయడమే కాదు. పెరుగుతుందికూడా - అనేవనరంగా కలువు మొక్కల హరించే అహారం ఎదార్థాలను నేలలో ఎదిలం చేయడానికి తద్వారా పైపాటు పనియోగపడడానికి అవకాశం వుంది.

వరి ఎండించిన తర్వాత దెబ్బా భూములలో వంకర నజ్జ ఎండించే రైతులు ఈ విషయాలలో మరింత శ్రద్ధ వహించాలి. పైపాటు చేయడం మూలంగానే అది తొందరగా అరి, మొక్కలు త్వరలో పెరిగి వస్తుంది. ఈ విషయమై అనుమానం వుంటే మీరు కృష్ణాజిల్లా వాసవామిలు గ్రామంలో ఏడ ఎకరాల మేర నజ్జను నాటిన శ్రీ అల్లూరి రామరామప్రభు గారి పొలాన్నిగాని, రామన పూడిలో శ్రీ యన్. నారాయణరావుగారి పొలాన్ని గాని, నేపూడలో శ్రీ సంజీవరావుగారి పొలాన్నిగాని జమీగొల్వేవల్లిలో శ్రీ పి. సాంబశివరావుగారి పొలాన్నిగాని చూచి రండి. మీకే తెలుస్తుంది. "పైపాటు మహాత్మ్యం".

అసలు పైపాటు పెడుగుదలకు నేల, నీరు, ఎరువు తోపాటు, దానికి చేసే దోహద అంటే "పైపాటు అంతరకృషి" కార్యక్రమాలు వాటి తూడా ముఖ్యమైనవి. అవసరమైతే ఒకసారికాదు రెండుసార్లు పైపాటు చేస్తే బ్రహ్మాండమైన ఫలితాలు కలుగుతాయని మా నమ్మకం మరి చేసి "మా నమ్మకం" తప్పని ఋజువు చేయండి చూద్దాం!

మీరుకూడా సంకర సజ్జను నాటిన వారి వలె, మొక్కజొన్న పొలంలో కలువు లేకుండా నీటి వాడుదల, నీటి నిర్గమనం సరిగా సాగిపోయేటట్టు చేసడానికిగాను పైపాటు అంతర కృషి పిడిగా చేయాలని కోరుతున్నాం.

తస్మాత్ జాగ్రత

ఎంతలు ముదిరిన కొలది. కొండంలో తీపి ఎక్కువయి, కొండి తొలిచే పురుగుల సంఖ్యయాత్ర ఎక్కువగా వుంటుంది. కాబట్టి మీ మొక్కజొన్న తోటకు "సహారా" ఇస్తూయీ దొంగ అను కనిపించిన వెంటనే యీ క్రింది వివరించిన బ్రహ్మాస్త్రాన్ని ఉపయోగించండి.

కొండం తొలిచే పురుగులకు బ్రహ్మాస్త్రం

ఆలస్యంగా విత్తిన సంకర మొక్కజొన్న మొక్కలను కొండం తొలిచే పురుగులు ఎట్టి నాశనం చేస్తున్నట్టు అనేక చోట్ల నుంచి రిపోర్టులు వస్తున్నాయి. వీటిని నాశనం చేయడానికి మొక్క మొవ్వలో "ఎంద్రిన్ రవ్వ" లేదా "ఎంద్రిన్ గుళికలు" కొద్దిగా వేయాలని యిదివరకే హెచ్చరించాం. అయితే ఈ మందు మార్కెట్‌లో లభ్యం కావడం లేదని అనేక మంది రైతులు ఫిర్యాదు చేశారు. ఇట్టి సందర్భంలో మీకు ఒక "బ్రహ్మాస్త్రాన్ని" ప్రసాదించ దలిచాం. ఈ బహ్మాస్త్రం నేషనల్ పీస్టు కార్పొరేషను అఫీసులందు (విజయవాడ కొండ రెడ్డిరోడ్డు; హైదరాబాదు - తేల్పన్ భవన్) లభ్యం కాగలదు. ఇది నిజంగా బ్రహ్మాస్త్రమే. మారణాయుధం పురుగులనేకాదు మనుష్యులను, జంతువులను కూడా బొట్టన పెట్టుకుంటుంది. జాగ్రత్తగా వాడకపోతే. ఈ మందు పేరు "థిమ్మెట్" ఇది అత్యంత విషపూరితమైనది. దీని ఖరీదు కిలో పది రూపాయలు మాత్రమే. "ఎంద్రిన్‌రవ్వ" లేక "గుళికలు" మొక్కల మొవ్వులలో వేసినట్టుగానే. ఈ "థిమ్మెట్ రవ్వ"ను మొక్కలలో కనుక ఒకసారివేస్తే. దాదాపు 15 నుంచి 20రోజుల వరకు కొండం తొలిచే పురుగులు అమొక్కల కెలాంటి హాని కలుగజేయవు.

"థిమ్మెట్"ను వుపయోగించే వ్యక్తి ఎంతో జాగ్రత్తగా వుండాలి, మూతికి అడ్డంగా ముక్కుకు వాసన తగిలకుండా గుడ్డను కట్టుకోవాలి.

అలాగే నేరుగా ఈ మందు శరీరంమీద ఎక్కడా పడకుండా చూచుకోవాలి.

చేతులకు గుడ్డలు కట్టుకొనిగాని, రబ్బరు తొడుగులను తొడుక్కొనిగాని ఈ మందును వాడాలి. ఆ తర్వాత ఆ గుడ్డలను లగిలేయాలి తొడుగులను శుభ్రంగా సబ్బు

(మిగతా 6 వ పేజీలో)

పెత్తందారు

"గెలుపోటముల మధ్య"

డాక్టర్ రామకృష్ణ సలహాలు

పాఠకులు పంపిన పండే హాలకు తెనాలి ఆంధ్ర ఆయుర్వేద పశు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యేజెళ్ళ రామకృష్ణ ఈ సలహాలు పంపించారు.

కె. శివారెడ్డి

ప్రశ్న: మా గేదె పేడ వంటలు వంటలుగా వేస్తూ, సరిగా మేత మేయడం లేదు. తగిన చికిత్సను "పాడి-వంటలు" ద్వారా తెల్పండి.

సమాధానం: ఇంగువ రెండు తులాలు చింతపండు పుడుసు ఒక పౌను కలిపి తొలి త్రాగించండి.

కె, రంగాచార్యులు,

కోడిరు.

ప్రశ్న: మా ఆవుకు లోపుడగులు పడి బాధపడుతున్నది. తగిన చికిత్సను తెల్పండి.

సమాధానం: వసబాదివి పుడిగులు ఎడిన చోట పెట్టితే పుడుగులు చస్తాయి వేడి ఎటితో కడిగి అక్కడ గంధనీలధూరం, వ్యాసలైను కలిపి రాయండి.

కొమ్మూరి ఆంజనేయులు,

కంచాడు.

ప్రశ్న: మా ఎద్దుకు సుశిమిరి వున్నది. తగిన మందును తెల్పండి

సమాధానం: "కీటాలో"అనే మందును సుశిమిరిగల చోట రోజు రాయండి.

అల్లూరి ఆదిలక్ష్మి

నెల్లూరు.

ప్రశ్న: మా కుక్కకు మీ సలహా అనుసరించగా బలహ్యాధి తగ్గింది. కాని, కుక్క సరిగా అన్నం తినడంలేదు. తగినమందును తెల్పండి.

సమాధానం: తెలుగులో దొరకడం కష్టము ఇంగ్లీషులో వున్నవి.

ఇల్లెందు అంజమ్మ,

శ్రీకాకుళం

ప్రశ్న: మా ఆవు శరీరంగోడకు దుద్దుకుంటున్నది. పుండ్లు కూడా ఎడినవి. తగిన మందు సోమవారం పత్రికద్వారా తెల్పండి.

సమాధానం: చదు ఉలవర్ర రెండు తులాలు. విస్మకాయరసం రెండు గిద్దలు ఉప్పు అర శేరు, అర్ధ శేరు గొడ పెద్దని నీరు కలిపి రోజు తాగించండి పుండ్లకు గంధ నీలధూరము, వ్యాసులైను కలిపి రాయండి. ఇలా15 రోజులు చేయండి ఇది దీర్ఘ వ్యాధి. తగ్గగలదు. కాని కొంచెం వ్యయపడి తీసు కుంటుంది.

రైతులకు ముఖ్యమైన సలహాలు

చెఱకు పైరుకు యూరియా ఎరువును మామూలుగా నేలలో కలిపి వేయడంకన్న స్ప్రేయర్‌తో చల్లడం మేలు. ఇలా చల్లడం వలన ఆ యూరియాను త్వరగా, ఎక్కువగా ఆ చెఱకు పైరు తీసుకోవడానికి వీలుంటుంది. అంతేకాదు, ఇలా చల్లితే మామూలుకన్న తక్కువ ఎరువు సరిపోతుంది. - ఈ విషయాలు పరిధ రాష్ట్రాలలోని పరిశోధన సంస్థలు చేసిన ప్రయోగాల వలన తెలిశాయి.

యూరియా చల్లడంవల్ల చెఱకు నాణ్యం. దిగుబడి హెచ్చుతాయి. యూరియా ఎరువు చల్లడము క్రిమిసంహారక మందు చల్లడము - ఈ రెండు పనులూ ఒక్కసారి చేయగలిస్తే కూలి ఖర్చులు తగుతాయి.

అందువల్లనం - రైతులు యూరియాను చల్లే పద్ధతిని అవలంబించి లాభమొందగలరు.

"గోధుమను, పప్పుదినుసును మిశ్రమపైరుగా పండించండి"

మెట్టపొగు ప్రాంతాలలో గోధుమలను, ఏదయినా పప్పు దినుసును కలిపివైరుచేస్తే-ఆ రెండూ కూడా విడివిడిగా పైరువేసినప్పటికన్న ఎక్కువ దిగుబడి నిస్తాయి. ఈ విషయం కోట (రాజస్థాన్)లోని భూ సంరక్షణ పరిశోధనాలయం వారి పరిశోధనల వలన తెలిశాయి

అక్కడి పరిశోధనలలో గోధుమలను, పప్పును విడి విడిగా పండించగా 315 కిలోల గోధుమలు, 315 కిలోల పప్పు (హెక్టారునుంచి) లభించాయి. హెక్టారుకు గోధుమల మంచి 38 రూపాలు, పప్పులవల్ల 25 రూపాయలు నికరలాభం వచ్చింది. రెండింటినీకలిపి మిశ్రమ పైరుగావుంచితే హెక్టారుకు 446 కిలోల దిగుబడి, 77 రూపాయల నికర లాభం వచ్చింది.

మిశ్రమపైరు వేసినప్పుడు గోధుమలను, పప్పును, వరుసమార్గాల పద్ధతులలో వేశారు. ఇందువలన కోతనని, మార్పిడి సులభమవుతాయి. గోధుమ పైరుకోసిన పప్పు దినుసుమొక్కలు ఏపుగా పెరగడానికోసం ఏర్పరుతుంది.

ఇలా మిశ్రమ పైరువేస్తే ఒక పైరు పోయినా ఇంకొక పైరయినా వుంటుంది. పప్పు దినుసుపైరు మూలంగా భూసారం కూడా హెచ్చుతుంది. కనుక మెట్ట పాగువేసే రైతులీ పద్ధతిని అవలంబించి లాభం పొందవచ్చును.

హెక్టారుకు 65 క్వింటాల్స్ నిచ్చే కొత్త గోధుమ రకం

ఈ రబీ కాలంలో ఎంతోమంది రైతులు సోనోరా 64 అన్న కొత్త మెక్సికన్ రకం గోధుమను పైరు చేస్తున్నారు. ఇంతవరకు జరిగిన పరిశోధనలలో ఈ సోనోరా.64 గోధుమ రకం హెక్టారుకు 65 క్వింటాల్ దిగుబడి నివ్వగలదని తేలింది.

ఇది త్వరగా కోతకు వస్తుంది. దీని గడ్డి పొట్టిగా వితరుగా వుంటుంది. రసాయనిక ఎరువుల హెచ్చుగా దీని మొక్క పడిపోదు ఎలు దీనికి నష్టమని ఎరువు ఎక్కువగానే. అంటే హెక్టారుకు 150 కిలోల నత్రజని చొప్పున అందివ్వాలి.

దీని విత్తనాలను వరుసలలో మరీ తోలుగా గాకుండా నాటాలి. ఈ పైరుకు నాలుగుయిదుసార్లు నీరు పెట్టాలి. వాతావరణం పరిస్థితులు ప్రతికూలించిన ఇది తట్టుకోగలదు.

ఈ రకం గోధుమలలో మాంసకృత్తులు ఎక్కువ. ఈ గోధుమలు పలేయడగా వుంటాయి.

రూపాయికి అయిదున్నర రూపాయలిచ్చే రాగి రకం

రసాయనిక ఎరువు కని రైతు ఖర్చుచేసిన ప్రతిరూ

భూమిశిస్తు వసూలుకు ప్రభుత్వాధికారం

- రెవిన్యూ మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్ ఏప్రిల్ 1—

అదనపు భూమిశిస్తు వసూలుచేసే అధికారం ప్రభుత్వానికి నేడు లేకపోయినా భూమిశిస్తు వసూలుచేసే అధికారం ప్రభుత్వానికి వుందని దీనిని వసూలు చేయడానికి ప్రత్యేకంగా ఆర్డినెన్సుగాని, శాసనంగాని అవసరం లేదని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు శాసనసభలో తెలియజేశారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అదనపు భూమిశిస్తు చట్టం సంపూర్ణంగా రద్దయింది. తత్ఫలితంగా అదనపు భూమిశిస్తు చట్టం అమలులో రద్దయిన పూర్వపు చట్టాలన్నీ పునరుజ్జీవనం పొందాయని. తత్కారణంగా పునరుజ్జీవనం పొందిన చట్టాల ప్రకారం భూమిశిస్తు వసూలుచేసే అధికారం ప్రభుత్వానికి వున్నట్టు శ్రీ రాజు వివరించారు

అదనపు భూమిశిస్తు చట్టం పూర్తిగా రద్దు కాలేదని, దానిలోని మూడు, నాలుగు, అయిదు సెక్షన్లు మాత్రమే సుప్రీం కోర్టు రద్దు చేసింది. అందువలన అదనపు భూమిశిస్తు చట్టం అమలులో రావడానికి పూర్వం వున్న చట్టాలు పునరుజ్జీవనం పొందడానికి ఏలులేదంటూ శ్రీ వాసిలాల గోపాల్ కృష్ణయ్య లేవదీసిన వాదనను శ్రీ రాజు త్రోసిపుచ్చారు.

సుప్రీం కోర్టు రెండవ జడ్జిమెంటు ప్రకారం, అదనంగా వసూలుచేయబడ్డ శిస్తును రైతులు భవిలో కట్టబోయే శిస్తు క్రింద జమచేసుకోవడం వలన వివరించబడింది కనుక, దాని తాత్పర్యం - భూమిశిస్తు వసూలుచేసే అధికారం ప్రభుత్వానికి వున్నప్పే గదా అంటూ శ్రీ రాజు తెలియజేశారు.

రైతు భూమికి యజమాని కాదు. ప్రభుత్వమే భూస్వామి అనికూడా శ్రీ రాజు అన్నారు.

అంతేకాకుండా అదనపు భూమిశిస్తు చట్టం పూర్తిగా రద్దయినట్టు కూడా జడ్జిమెంటు చదివితే విదితమవుతుందని ఆయన అన్నారు.

అదనపు భూమిశిస్తు రద్దవడంవల్ల ఏర్పడ్డ ఎరిసికుల గురించి శాసనసభ నేటి వాయిదాతరం ప్రత్యేకంగా సమావేశమై రెండు గంటలపాటు చర్చించింది.

అనుక్రమంగా వస్తున్న అనాది వ్యాయ సూత్రాన్ని దర్శిస్తే ఎరిసికి భూమి మీద హక్కుకాదు యావత్తు ప్రభుత్వానిదనీ భూమిని పాలించే తత్ఫలితంగా వచ్చే ఆదాయంలో కొంత భాగం ప్రభుత్వానికి ఎమ్మగా చెల్లించి తక్కినది పొందాలని అట్టిపెట్టుకొనే హక్కు మాత్రమే రైతుదని తెలుస్తోందని రెవిన్యూ మంత్రి తెలియజేశారు

తరువాత వచ్చిన అనేక జడ్జిమెంట్లు పరిశీలిస్తున్నా భూమిమీద ప్రభుత్వానికి రైతుకు వున్నదే హక్కులు (పేటెంటరీ రైట్సు) వున్నట్టు కూడా విదితమవుతోందని ఆయన అన్నారు.

రైతుకు సత్వపరిహారం చెల్లించేటప్పుడు రైతు చేసినభూమి అభివృద్ధికేగాని, భూమాన్యానికి అది ఎల్లి చనట్టు అనుమానంగా వస్తున్న ఆచారం వల్ల తెలుస్తున్నదని శ్రీ రాజు వివరించారు.

కొన్ని సాంకేతిక కారణాలవల్ల మాత్రమే అదనపు భూమిశిస్తు చట్టం రద్దు కాలేదని శ్రీ రాజు తెలియజేస్తూ, చట్టం రద్దు రూపొందిస్తున్నప్పుడే ఆ లోపాలను సరిదిద్ది వుంటే, చట్టం రద్దుకాబడి వుండేది కాదన్నారు.

ఈ లోపాలకు బాధ్యత సుప్రీంకోర్టుది కాదు ఎరిపాలనా యంత్రాంగానిది కాదు. బాధ్యత యావత్తూ శాసనసభదే అన్నారాయన. చొప్పించదలచిన అంశాలను చొప్పించకపోవడంలో లా ఎమేకిదా అంటూ ప్రశ్నించారు.

అటువంటప్పుడు లోపాలనుద్దేశించడం శాసన సభ ధర్మం కాదా అంటూ ప్రశ్నించారు.

ఈ లాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇప్పుడేమి చేయదని ఈ నెల 14, 15 వ తేదీలలో శాసనసభలోని పెద్దలతో సంప్రదించిన తరువాతనే ప్రభుత్వం ఏదైనా చేస్తుందని ఆయన తెలియజేశారు.

అదనపు శిస్తు వసూలుచేసినప్పుడు కొందరికి రసీదులు ఇచ్చినా, కొందరికి కారణాంతరాలవల్ల ఇవ్వకపోయినా, కొందరు రసీదులు పారవేసుకున్నా అడ్జెస్టు చెయ్యవలసిన డబ్బు ఎక్కడికీ పోదని, లెక్కలన్నీ ప్రభుత్వ తహశీల్ అఫీసుల్లో సరిగా వున్నాయని శ్రీ రాజు వివరించారు.

ఖమ్మం జిల్లా యువజనోత్సవాలు

ఖమ్మం, ఏప్రిల్ 2— విద్యాశాఖ ఆధ్వర్యాన మార్చి 28, 29 తేదీలలో ఖమ్మం "పేపిలియన్ (గ్రౌండ్స్)లో" నిర్వహింపబడిన యువజనోత్సవాలు మార్చి 29 న ముగిసినవని బహుమతి ప్రదాన సభకు జిల్లా కలెక్టర్ శ్రీ వి. కె. శ్రీనివాసన్ అధ్యక్షత వహించి తమ ప్రసంగంలో ఎందరో ప్రముఖులు యువజనులకు ఎంతగానో క్రీడా సంఘ సేవాసంస్థలను విస్తృతము చేసే కార్యక్రమాలు అధికంగా ప్రవేశపెట్టాలనిచెప్పారు యువ నోత్సవాలను జయప్రదముగా నిర్వహించినందుకు విద్యాశాఖాధికారులు అభినందించారు. జిల్లా విద్యా శాఖాధికారిణి కుమారి వి. టి మృగశిర అటల పోటీలు, క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంచిపెట్టారు. పరిశీలకులు జిల్లా గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ పి. వి. రామకృష్ణారావు స్వాగతము చెప్పారు. ఉత్సవ నిర్వహణ కమిటి కన్వీనర్ శ్రీ కె. హెచ్ బి వేదికను సమర్పించారు. జిల్లా పాఠశాలల పర్యవేక్షకులు శ్రీ ఎం. రవీంద్రనాథం కృతజ్ఞత వందనములర్పించారు. పౌర సంబంధాలు సమాచార శాఖ తరపున శ్రీ జాన్ బ్రిందం "యూత్‌రాజ్" బుర్రకథ పర్తులు సంఘం హాలులో ఏర్పాటు చేయబడినది వివిధ సమితుల యువజన సంఘాలు పాల్గొన్న ఈ ఉత్సవాలను జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ రాంసింగ్ ప్రారంభించారు.

పరిపాలన సంస్కరణల నివేదిక

అసెంబ్లీలో చర్చ వివరాలు

హైదరాబాద్, ఏప్రిల్ 1— అసెంబ్లీలో పరిపాలన సంస్కరణల సంఘం నివేదికపై జరిగిన చర్చలో ప్రధాన భాగాన్ని "ఆంధ్రజ్యోతి" నిన్ననే ప్రకటించింది మిగిలిన వివరాలివి.

మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. హెచ్ రాజేశ్వరరావు మాట్లాడుతూ, ఆర్ డి. ఓ. ఉద్యోగులను రద్దు చేయాలని అన్నారు రాజకీయ అధికారులు పూర్తిగా కమ్యూనిస్టులనే తప్ప ఏపదవుకూడా పలవంతం అయిందన్న పరిపాలనా సంస్కరణల సంఘం నివేదికతో ఆయన కీలభవించారు. కాంగ్రెసుకు ఎన్నికల విధుల ప్రదానానికి నాధనలుగా ఆఫీసర్లు వినియోగింపబడుతున్నట్టు ఆయన ఆరోపించారు.

ఆఫీసర్లను తమ స్వంత పనులకు వినియోగించుకొనవచ్చునన్న అభిప్రాయంతోనే కంట్రాక్టర్లు పథకాలను ఇవ్వడానికి సిద్ధపడుతున్నారని కూడా ఆయన ఆరోపించారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇండిపెండెంటు) మాట్లాడుతూ, "పరిపాలనా యంత్రాంగం యావత్తు రాజకీయ నాయకత్వానికి దాసోహం చేసుకొనేందుకు ఉపయోగిస్తున్నారు నేతి బిరకాయలో నేయి ఎంత వున్నదో. ఈ సంస్కరణ పోర్టులో సంస్కరణ కూడా అంతే వున్నది" అని విమర్శించారు.

శ్రీ జి. సుబ్బరామిరెడ్డి (పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ) మాట్లాడుతూ, అన్ని జిల్లాల ఎం. ఎల్. ఏ. లు హైదరాబాద్ వచ్చి మంత్రులతో సమావేశమై వృద్ధాచయతకు ఐదు లుగా వారంతా జిల్లాస్థాయి సమావేశాలలో పాల్గొని అసెంబ్లీలో వారిపరువు పాల్గొనడానికి ఒక ప్రతినిధిని ఎన్నుకొనాలని సూచించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పోతు లగున్నయ్య ప్రసంగిస్తూ, "అప్పర్ డివిజన్ క్లర్కులు ప్రభుత్వాన్ని నడుపుతున్నారని. వెనకటలు వారు ఏమీవాస్తే దానిమీద సంతకం మాత్రం పెడతారని ప్రజలు అనుకుంటున్నారు. ఇది మారాలి అధ్యక్షా" అని అన్నారు.

పి. డబ్ల్యు. డి.లో అవినీతిని నిరూపించడానికి కంట్రాక్టు వద్దతిని రద్దుచేయాలని శ్రీ గున్నయ్య సూచించారు.

రెవిన్యూ ఇన్‌స్పెక్టరను రద్దుచేసి ఆ డబ్బును గ్రామాధికారుల జీతాలను పెంచడానికి వినియోగించవచ్చు నని ఆయన సూచించారు



ఇండియా నేపాల్ల మధ్య ఢిల్లీలో వాణిజ్య సంభాషణలు. నేపాల్ ప్రతినిధి వర్గ నాయకుడు (శ్రీ కె. వి. అధికారిని (కుడినుంచి రెండవ వ్యక్తి) భారతీయ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ బి. డి. జయల్ (ఎడమనుంచి మూడవ వ్యక్తి) చిత్రంలో చూడవచ్చు

ఫ్లారెన్స్‌లో హ్యూబర్ట్ హంఫ్రీకి కోడిగుడ్ల స్వాగతం

ఫ్లారెన్సు, ఏప్రిల్ 2— అమెరికా వైస్ ప్రెసిడెంటు హ్యూబర్టు హంఫ్రీ నిన్న ఫ్లారెన్సు వచ్చినప్పుడు కలహ నిమగ్నులైన ప్రదర్శకులు, విసరివేసిన రెండు కోడిగుడ్లు ఆయనకు స్వాగతం చెప్పాయి.

కోడిగుడ్లు వైస్ ప్రెసిడెంట్‌ను తప్పిపోయాయట కాని ఒకటి మాత్రం వైస్ ప్రెసిడెంట్ వెంటవున్న అమెరికన్ కాన్సుల్ జనరల్ జోసెఫ్ సి. ఏలర్‌కు తగిలిందట

అమెరికన్ గూఢచారి సంస్థ ఉద్యోగులు తమ నాయకునిపై కోడిగుడ్లు విసరిన వ్యక్తిని పట్టుకొని ఇటాలియన్ పోలీసులకు అప్పగించారు. అవ్వ క్తి ఒక యూనివర్సిటీ విద్యార్థి అని పోలీసులు కనుగొన్నారు.

అమెరికన్ ప్రతినిధులైనా అనుకూలురైనా ప్రదర్శకులమధ్య పెద్ద వాదం చెలరేగింది. వారు ఒకరినొకరు అణచివేయడానికి ప్రయత్నించారు.

వైస్ ప్రెసిడెంట్ హంఫ్రీ ముఖానికి కోడిగుడు దెబ్బ తగిలినట్టు కొందరు ఎత్తయితి సాక్షులు చెప్పగా అమెరికన్ అధికారులు ఆ వార్తను ఖండించారు.

పశ్చిమ గోదావరిలో బాపులు తవ్వకం తక్కావీ బుణాలు

పరిషత్తు స్థాయీ సంఘ చేవంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఏలూరు, ఏప్రిల్ 2 —

పశ్చిమ గోదావరి జిలాలో ఏడు బ్లాలలో 75 బావులు తవ్వడానికి 75 వేల రూపాయలను తక్కావి బుణాలు ఇవ్వడానికి 39 400 రూపాయలను పరిషత్తు ఉపకమిటి స్థాయీ సంఘం మంజూరు చేసింది

నిరాశ్రయులైన సర్వకాదుల పారిశ్రామిక సహకార సంఘాలకు బుణాలను ఇచ్చే నిమిత్తం లక్షి రూపాయలను రెండవస్థాయీ సంఘం మంజూరు చేసింది జంగారెడ్డి గూడెంలోని ప్రూట్ కాన్సింగ్ ఎంటర్ప్రైజెస్‌కు 30 వేల రూపాయలు, ఏలూరులోని సహకార మంజూరాలయానికి ఏడువేల రూపాయలు మంజూరు చేయబడినవి.

1967-68 సంవత్సరంలో జిలా పరిషత్తు సెకండరీ స్కూళ్ళ భవనాల రమత్తులకు 3,82,000 రూపాయలను మూడవ స్థాయీసంఘం మంజూరు చేసింది.

ప్రభుత్వ మంజూరు చేసిన అయిదువేల రూపాయలను జిల్లాలోని వివిధ మహిళా మండలులకు గ్రాంటులుగా నాలుగవ స్థాయీ సంఘం పంచిపెట్టింది.

పరిషత్తు ఒకటవ, రెండవ, మూడవ, నాల్గవ స్థాయీ సంఘాల సమావేశాలు 29 వ తేదీన జరిగాయి.

ఈ సమావేశాలకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ సి హెచ్. బి. హెచ్. రామజోగయ్య అధ్యక్షత వహించారు.

హరిజనులకు గృహాలు

అయిదవ, ఆరవ స్థాయీ సంఘాల సమావేశాలు 30వ తేదీన జరిగాయి

సమావేశాలకు జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ సి. రామజోగయ్య అధ్యక్షత వహించారు.

ఇళ్ళను నిర్మించుకునే దుకు హరిజనవాడల్లో ప్రతి ఒక్కొక్కరికి 50 రూపాయల చొప్పున గ్రాంటులు ఇవ్వడానికి యాదవోలు, సిద్ధాంతం, కొండపూడి గ్రామాలను బదవ స్థాయీ సంఘం ఎన్నుకొంది

జిలాలోని వివిధ రోడ్లకు మెటలింగ్ చేయడానికి, మరికొన్ని పాడు చేయడానికి రు 15 63 00 లను ఆరవ స్థాయీ సంఘం మంజూరు చేసింది.

ఉత్తరప్రదేశ్ పరిస్థితిపై ప్రధానితో చర్చ నిమిత్తం కాశీకి గవర్నర్ రాక

వారణాసి, ఏప్రిల్ 2—

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వనాథ్‌దాస్ నేటి ఉదయం తిలవని తిలంపుగా లక్నోనుంచి ఇక్కడికి 16 మైళ్ళ దూరంలో ఉన్న బాబత్‌పూర్ విమానాశ్రయంలో ప్రధానిని కలుసుకొని పది నిమిషాలపాటు జనాంతిక సంభాషణలు జరిపారు.

నిన్నటితో 17 రోజులు నిండిన గుప్త మంత్రివర్గం ఎతనంవల్ల ఏర్పడిన రాజకీయ పరిస్థితి మధ్య కాంగ్రెసేతర ప్రభుత్వం నిర్మాణానికిగల అవకాశాలను గురించి ఆయన ప్రధాని తో చర్చించినట్టు తెలుస్తున్నది.

కేంద్ర మంత్రులతో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2— ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసు మంత్రివర్గం పతనంపై ప్రధాని శ్రీమతి గాంధీ నిన్నరాత్రి తన మంత్రివర సీనియర్ సభ్యులతో సంప్రతింపులు జరిపారు.

ఆమె సంప్రతింపులు జరిపిన వారిలో ఉప ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, హోంమంత్రి శ్రీ చవాన్ ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌లు ఉన్నారు.

పాట్నా నుంచి ఢిల్లీకి విమానంలో వెడుతు డగా మంత్రివర్గం పతనాన్ని గురించి ప్రధానికి తెలియజేయబడింది.

నాలుగవ తేదీన కాంగ్రెసు పార్లమెంటరీ బోరు చర్చ

మద్రాసు, ఏప్రిల్ 2— కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఏప్రిల్ నాల్గవ తేదీన న్యూఢిల్లీలో సమావేశమైనప్పుడు ఉత్తర ప్రదేశ్‌లో గుప్తా మంత్రివర్గం రాజీనామా వల్ల ఏర్పడిన పరిణామాల గురించి చర్చించగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నేడిక్కడ తెలిపారు.

ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసు మంత్రివర్గ పతనంపై వ్యాఖ్యానించడానికి శ్రీ కామరాజ్ విరాకరించారు. అయితే రేపు ఢిల్లీ వెడుతున్నారు ఆయన అక్కడ బహుశా ఎదిరోజులు వుండవచ్చు.

లక్నో వీధులలో కోలాహల దృశ్యాలు

లక్నో ఏప్రిల్ 2— ఉత్తరప్రదేశ్‌లో 18 రోజులకితరం ఏర్పడిన శ్రీ సి. బి. గుప్తా మంత్రివర్గం నిన్న పదిపోవడంతో లక్నో బజారులన్నీ కోలాహల దృశ్యాలతో నిండిపోయాయి.

పరిస్థితులు మళ్ళీ కాంగ్రెసేతర ప్రభుత్వం నిర్మాణానికిగల అవకాశాలను గురించి ఆయన ప్రధాని తో చర్చించినట్టు తెలుస్తున్నది.

ఐకాన్ కేంద్రాలలో ప్రజలు చిన్నచిన్న గుంపులుగా కూడి మంత్రివర్గం పతనాన్ని గురించి మాట్లాడుకుంటున్నారు

కొన్ని ప్రాంతాలలో ఉరేగింపులు కూడా తీయబడ్డాయి. ఈ ఉరేగింపులలో కాంగ్రెసుకు, శ్రీ గుప్తకు వ్యతిరేకంగా నినాదాలు ఇవ్వబడ్డాయి. గుప్త నివాస భవనానికి ఎదురుగా పెద్ద ఉరేగింపు ప్రదర్శన జరుపబడింది.

ప్రభుత్వ పతనాన్ని గురించి ప్రజలకు తెలియజేయడానికి ప్రత్యేక దినపత్రికలు ప్రత్యేక సంచికలను ముద్రించాయి.

శ్రీ వరదాచారి ఉరేగింపులో ఇంటి తీసుకొనివెళ్ళారు. ఈ ఉరేగింపులో శాసన సభ్యులు పలువురు ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన ఉద్యోగులు ఉన్నారు

గుప్త మంత్రివర్గం పడిపోయిందని వార్త తెలియగానే ఉద్యోగులంతా బయటికి వచ్చారు.

ఓహోరు ముఖ్యమంత్రి శ్రీ సిన్హా వ్యాఖ్య

పాట్నా, ఏప్రిల్ 2— ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసు ప్రభుత్వం పతనం చెందడంపై బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా హర్షం వెలిబుచ్చారు.

పార్లమెంటు మంత్రి శ్రీ రామానంద్ తివారి మాట్లాడుతూ కాంగ్రెసు ప్రతిష్ఠాపనకు ప్రజలు ఇకనైనా కోరడం లేదనడానికి ఇదే సూచన అన్నారు.

కాంగ్రెసు పరిస్థితి రోజురోజుకీ వున్న రాష్ట్రాలలో ఏమాత్రం పనిచేయడానికి ఎంతమాత్రం ప్రయత్నించడంలేదని కాంగ్రెసు నాయకులకు ఆయన సలహా ఇచ్చారు.

బీహారు రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానిస్తూ "శ్రీ సి. బి. గుప్త రాజీనామా తప్పనిసరి అయిన ప్రభుత్వం పతనం కావడం తప్పని సరి అని అన్నారు ఈ పతనం ఇంత సత్వరంగా రావడమే ఆశ్చర్యకరంగా ఉందని ఆయన అన్నారు

తారా కిశోరీ సిన్హా

ప్రముఖ కాంగ్రెసు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి తారా కిశోరీ సిన్హా గుప్తా మంత్రివర్గం పతనంపై వ్యాఖ్యానిస్తూ "భవిష్యత్తులో కాంగ్రెసుకు ఏమి జరబోతున్నదో చూచుకోవలసివుంది ఇప్పటికి జరిగిందానిదీ పశ్చాత్తాపం మాత్రమే" నని అన్నారు.

కాంగ్రెసు పార్టీ కరకమైన జబ్బుతో బాధ పడుతున్నది ఉజ్జ్వల గతకరిణాలు దాటాలంటే తగిన పనిగా తీవ్రమైనవని ఆమె అన్నారు.

'పార్టీలో తిరుగుబాటు వర్గం ఏర్పడే ప్రశ్నే లేదు'

యు. పి. ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా స్పష్టీకరణ

లక్నో, ఏప్రిల్ 2— కాంగ్రెసు లెజిస్లేచరీ పార్టీలో సంక్షోభం ఏర్పడుతుందనే ఊహాగానాలు ఏర్పడినప్పటికీ తనకు తెలియదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి సి. బి. గుప్తా మున్న రాత్రి స్పష్టం చేశారు.

మాకు సంకీర్ణపాలనా మంత్రి చరణ్ సింగ్ నాయకత్వం వహించి తమతో కొంతమంది పార్టీసభ్యులలో అసంతృప్తి ప్రబలి పోతున్నదని వార్తల విషయమై శ్రీ గుప్తా పత్రికల వారితో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు

మేము కాంగ్రెసు సంస్థకు చెందిన వారమే గత అనుభవాలనుంచి మేమెన్నో గుణపాఠాలను నేర్చుకొన్నాం. పార్టీ సభ్యులు కూడా గత అనుభవాలనుబట్టి ఎక్కువ జాగ్రత్తతో వ్యవహరించగలరని ఆశిస్తున్నాను" అని శ్రీ గుప్తా పేర్కొన్నారు

పార్టీ నాయకత్వం కాంగ్రెసు పరంగా తిరుగుబాటు వర్గాలు ఏర్పడటం ప్రశ్న తలెత్తకుండా ఆయన అన్నారు. పార్టీ సంక్షోభం వస్తుందని అన్న కిషన్ సమస్యలను పరిష్కరించడానికి పార్టీ సభ్యులు సంసిద్ధంగా వున్నారని శ్రీ గుప్తా స్పష్టం చేశారు

ఇంతవరకు ఉదయించిన విషయాలను గురించి లేదా పోటీ ప్రాధాన్యం. ప్రచారం ఇవ్వడం జరిగిందనే మాత్రమే శ్రీ గుప్తా పేర్కొన్నారు.

యు. పి. విధానసభ సమైక్య ప్రతిపక్ష పార్టీ ఉపనాయకునిగా శ్రీ గంగారామ్ తిల్వార్ ఎన్నిక

లక్నో, ఏప్రిల్ 2— ఉత్తరప్రదేశ్ విధాన సభలో ప్రతిపక్షాల సమైక్య లెజిస్లేచర్ పార్టీ ఉప నాయకునిగా జనసంఘం వర్గం నాయకుడు శ్రీ గంగారామ్ తిల్వార్ నియమించబడ్డారు.

సమైక్య లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ ఆర్. సి. వర్మ నుంచి ఈ సమాచారం అందగానే విధానసభ స్పీకర్ జె. ఎస్. అగర్వాల్ ఈ విషయాన్ని మొన్న ప్రకటించాడు.

రాష్ట్రపతి ఎన్నికపట్ల ప్రతిపక్షాలవారి వైఖరి

నేడే మధులిమాయేచే సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ ఏప్రిల్ 2—

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి చర్చించే నిమిత్తం పార్లమెంటులోని అన్ని ప్రతిపక్షాల నాయకులతో కూడిన సమావేశాన్ని లోక సభలో సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే రేపు ఏర్పాటు చేస్తున్నారు

లోకసభ వర్షాల సమయంలో ఉపయోగించవలసిన భాషలకుసంబంధించి స్పీకర్‌కు శ్రీ మధులిమాయే ఎంపిన ప్రశ్నాన్ని గురించి కూడా ఈనాయకులు చర్చిస్తారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీగాక వివిధ పార్లమెంటరీ కమిటీలలో ప్రతిపక్షాలకు ప్రాతినిధ్యం ఇచ్చే విషయాన్ని గురించి కూడా ఈ సమావేశం చర్చిస్తుంది.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా ప్రతిపక్ష సభ్యుడు ఉండాలనే విషయం పై వివిధ వార్తలకు దారితీసిన చీఫ్ విప్పు లు కాంగ్రెసుపార్టీ చీఫ్‌విప్‌తో ఇదివరకే ఒక ఒప్పందానికి వచ్చారు.

పార్లమెంటులోని అయిదు పేజర్ పార్టీలకు చెందిన సభ్యులు వరసవారీగా కమిటీ చైర్మన్‌లుగా ఉంటారు.

స్వతంత్ర పార్టీ, జన సంఘం, ద్రవిడ మున్నేత్ర కజగం, కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రతినిధులు క్రమంగా ఒక్కొక్క సంవత్సరం ఈ కమిటీ చైర్మన్‌లుగా ఉంటారు

ఎన్నికల సంఘం ప్రకటన

రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం ఒక ప్రకటన చేసింది

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉప రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌ల పదవీ కాలం మే నెల 12 వ తేదీతో సమాప్తమవుతుంది.

నామినేషన్ల గడువు పరిమితి 1967 ఏప్రిల్ 13; స్క్రూటినీ ఏప్రిల్ 15; ఉపసంహరణ ఏప్రిల్ 18; అవసరమైతే 1967 మే అరవ తేదీన పోలింగ్ జరుగుతుంది.

ఒక ఏడాదిపాటు సమ్మెలకు స్వస్తి

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 2— ఒక సంవత్సరంపాటు సమ్మెలు చేయవద్దు అని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

మూడు రోజుల క్రితం విరమించబడిన విజయవాడ కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగుల సమ్మెపై ప్రతిపాదించబడిన కాల్ అటెన్షన్ తీర్మానానికి జవాబుఇస్తూ ముఖ్యమంత్రి పై సూచన చేశారు.

కరీ అటెన్షన్ తీర్మానాన్ని శ్రీ సి. వి. కె రావు తదితరులు ప్రతిపాదించారు.

సహకార సంస్థలలో వేతనాలను గురించి చర్యలు చేయడానికి ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ ప్రగడ కోటయ్య ఒక సూచన చేశారు.

ఉప్పరపల్లిలో దొమ్మీ, దోపిడీలు

ఒక వ్యక్తిమృతి : మరొకనికి గాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 1— వరంగల్ జిల్లా నర్సంపేట సర్కిల్‌లోని ఉప్పరపల్లి గ్రామంలో గురువారంనాడు జరిగిన దొమ్మిలో ఒక వ్యక్తి మరణించాడని మరొకనికి గాయాలు తగిలాయని ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి వార్త అందినది

పోలీసులకు అందిన సమాచారాన్నిబట్టి 100 మందిఅ తివారి కమ్యూనిస్టులు ఉప్పరపల్లి, పరిసర గ్రామాలపై దాడిచేసి అయిదు ఇళ్ళను దోచుకున్నారని, 25 వేల రూపాయలు విలువగల బంగారాన్ని సగదును తీసుకుపోయారని, ఎం. కుమారయ్య అనే వ్యక్తిని హత్యచేశారని తెలుస్తున్నది.

ఈ గ్రామంలోని ఒకర్లలో అధిక సంఖ్యాకులు కాంగ్రెసు అభ్యర్థికి ఓటువేసి కమ్యూనిస్టు అభ్యర్థి పరాజయానికి కారకులయినారన్న కోపంతో అతివాద కమ్యూనిస్టులు ఈ దర లకు పూనుకొన్నారని చెప్పబడుతున్నది.

అమెరికా శాంతి దళం వారికి పరిపాలనా నివేదిక ప్రతుల జారీ

శ్రీ నాగిరెడ్డి అభ్యంతరం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 2— ప్రాధాన్యత ప్రాతిపదికపై అమెరికా శాంతి దళం వారికి పరిపాలనా నివేదికను జారీ చేయడాన్ని మార్క్సిస్టు నాయకుడు శ్రీ టి నాగిరెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ అభ్యంతరం తెలిపారు.

శాసన సభలో శ్రీ నాగిరెడ్డి పై అభ్యంతరాన్ని తెలుపగానే ముఖ్య మంత్రి ఆశ్చర్యపడినట్టు కనిపించారు.

ఈ అంశాన్ని సమాచార మంత్రికి తెలపాలని అనునవటికి తాను ఈ విషయమై దర్యాప్తు చేస్తానని ముఖ్య మంత్రి చెప్పారు.

90 వేలపద్దులకు అభ్యంతరాలు, అపరిష్కృత పరిస్థితి

శాసన సభకు సమర్పించిన ఆడిట్ రిపోర్టులోని విశేషాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి, హైదరాబాద్, ఏప్రిల్ 2—

1966 మార్చి నెల వరకుగల కాలానికి వచ్చిన ఆడిట్ అభ్యంతరాలు. 1966 అక్టోబర్ నెలాఖరుకు పరిష్కారానికి విరీక్షిస్తున్న పద్దులు 90 వేలు వున్నాయని. వాటి మొత్తం విలువ రు. 31,99 కోట్లు అని తెలుస్తున్నది

1967 ఆడిట్ నివేదికలో ఈ విషయాన్ని వివరించబడింది ఈ నివేదిక ప్రతిని నిన్న రాష్ట్ర అసెంబ్లీకి సమర్పించడం జరిగింది

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 1958-59 నుంచి 1965-66 సంవత్సరంవరకు గల కాలానికి సంబంధించి రు 7.97 కోట్ల మేరకు వున్న 10,741 అభ్యంతరాలను ఆడిట్ పరిశీలించారు. చీఫ్ ఎక్కౌంట్స్ ఆఫీసరు ప్రతిపాదించడం జరిగింది.

సంవత్సరం కన్న మించిన కాలానికి 8,773 అభ్యంతరాలు వచ్చాయని రు 5.26 కోట్ల మేరకు గల మొత్తం సెటిల్‌మెంట్‌కు వచ్చినదని ఆ నివేదికలో పేర్కొనబడింది.

ఆడిట్ అభ్యంతరాలను పరిష్కరించడానికి 1965 ఏప్రిల్ నెలలో ఒక స్పెషల్ ఆఫీసర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆ అధికారినహాయంతో 1963 మార్చి నెలలో అంతమయ్యే కాలానికి ఆరోగ్యం, గృహనిర్మాణం, మునిసిపల్ పరిపాలనా శాఖలకు చెందిన రు. 42 6 లక్షలవిలువ గల 4,271 అంశాలను 1966 అక్టోబరు నెలాఖరుకు పరిష్కరించడం జరిగింది.

రు. 15 64 కోట్ల మేరకు వున్న 2 000 అంశాలను అపరిష్కృతంగా వుంచడం జరిగింది. వౌచర్లు, ముద్రవేసిన రసీదులు, వివరాల ఎద్దులు ఇంకా సమర్పించబడనందు వాటిని అపరిష్కృతంగా వుంచారు.

అహార వ్యవసాయ శాఖ రు. 2.11 కోట్లకు, విద్యాశాఖ రు. 1 05 కోట్లకు వివరాలతో పద్దులను పంపవలసి వున్నది.

హైదరాబాద్ జిల్లా హిందీ ప్రచారక మండలి కార్యవర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 2 — శ్రీ చవాకుల నరసింహమూర్తి అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా హిందీ ప్రచారక మండలి సర్వసభ్య సమావేశం మార్చి 27 వ తేదీన జరిగింది, ఈ కిందివారు జిల్లా కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు శ్రీ ఎం. శంకరరావు. ఉపాధ్యక్షులు శ్రీ గుంటువల్లి రాజగోపాలం, ప్రధానకార్యదర్శి శ్రీ పి. రామిరెడ్డి. సంయుక్త కార్యదర్శులు శ్రీ యు. శ్యామసుందర్. హరిశ్చంద్ర (విద్యార్థి)

సభ్యులు శ్రీ యాకులు ఎన్. సత్యనారాయణ, ఎల్ బిరామిరెడ్డి. కె. వరదరాజా, జి. మహేశ్వర్, హర్షలాల్ తివారి, సి హెచ్. సభ ముగిసింది.

వి సుబ్రహ్మణ్యం. మోటూరి సత్యనారాయణ అలూరి రామారావు. శ్రీమతి కె. కాంతాబాయి. ఎస్. పణయ్య చౌదరి, వేమూరి హరినారాయణశర్మ.

ఈ కింది సభ్యులు దక్షిణ భారత హిందీ ప్రచారకసభ ఆంధ్ర. హైదరాబాద్‌కు ప్రతినిధులుగా ఎన్నికయ్యారు.

పై

బీహారులో దుర్భర కరవు పరిస్థితులు

మిగులు రాష్ట్రాలు సహాయపడాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) డాల్టన్‌గంజ్ (బీహార్), ఏప్రిల్ 2—

బీహార్‌లోని కరవు బాధిత ప్రాంతాలకు ముఖ్యంగా పలమావ్ జిల్లాకు సాధ్యమైనంత మేరకు కేంద్రంనుంచి, రాష్ట్ర ప్రభుత్వంనుంచి సహాయం అందగలదని ప్రధాని శ్రీమతి గాంధి నిన్న హామీ ఇచ్చారు

నిన్న ఇక్కడికిరాగానే విమానాశ్రయంలో తమ రాకకై వేచివున్న ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇండియాలోని మిగులురాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు సహాయంచేసి ఆదుకోవాలని శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు.

అనావృష్టి తెచ్చిన విపత్తు పలమావ్ జిల్లాకే పరిమితం కాలేదని, అది బీహార్ మొత్తానికి, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని భాగాలకు కూడ వ్యాపించిందని ఆమె అన్నారు

ప్రజాసంక్షేమ కార్యక్రమాలను అమలు జరపడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ సహాయ సహకారాలను అందజేయాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో తూర్పు యు. పి. లోని గోరఖ్ పూర్ జిల్లాలో విద్యార్థులు ఒక లక్ష రద్దారావులు త్రవ్వడాన్ని ప్రధాని ఉదహరించారు.

ఈ విపత్తును ప్రజలు ధైర్యంతో ఎదుర్కొనాలని ఆమె అన్నారు. ఈ వెలలో కురిసిన అకాల వర్షాలు వ్యవసాయదారులకు ఎంత మాత్రం ఉపయోగపడలేదని ఆమె అన్నారు. వచ్చే వర్షాకాలం వరకు ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని ఆమె అన్నారు.

ప్రధాని వెంట బీహారు పరిషత్ సంఘం అధ్యక్షుడు శ్రీజయప్రకాశ్ నారాయణ, ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా వున్నారు. సమాజాభివృద్ధి శాఖామంత్రి శ్రీ రామానందతివారి (ఎస్. ఎస్.పి) నిన్న ఉదయం గౌహతినుంచి ఇక్కడికి విమానంలో వచ్చారు.

విమానాశ్రయం నుంచి శ్రీమతి గాంధి లేసిగంజ్‌కు కారులో వెళ్ళారు. పోలీస్‌రాష్ట్రపద శరీర సౌందర్యం ఎత్తకాన్ని చూశారు. మీకు రోజూ సరిగా కూలిస్తున్నారా అని ఒక కూలిని ప్రధాని అడిగారు.

ఈ పత్రికలను అమలు జరిపేటప్పుడు భవిష్యత్తులో వీటి ఉపయోగాన్ని దృష్టిలో ఉంచుకున్నారా అని శ్రీమతి గాంధి కొందరు అధికారులను అడిగారు పలమావ్ డిప్యూటి కమిషనర్ డాక్టర్ సురేశ్‌కుమార్ సిన్హా అందుకు "అవును" అని సమాధానం చెప్పారు.

ప్రారంభంలో డాల్టన్ గంజ్ విమానాశ్రయానికి ప్రధానిరాగానే కంట్రోల్ రూమ్‌లో వివిధ పథకాల సంఘాలకు చెందిన ప్రతినిధులు ఆమెను కలుసుకొని పథకాల కార్యక్రమాల అమలులో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి వివరించారు.

విమానాశ్రయంలో గుమికూడిన ప్రజలు పిల్లలకు స్కూలు జీతాలు తొలగించాలని, భూమిలేని మధ్యతరగతి ప్రజలకు సహాయం చేయాలని ప్రధానిని కోరారు.

శాసనమండలిలో వరంగలు లోకల్ అథారిటీస్ స్థానం

కాంగ్రెసు, స్వతంత్రపార్టీ అభ్యర్థుల నామినేషన్‌లు

వరంగల్లు, ఏప్రిల్ 2— ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఖాళీ అయిన స్థానానికి వరంగల్లు లోకల్ అథారిటీస్ నియోజకవర్గంనుంచి శ్రీమతి కనకరత్నమ్మ (కాంగ్రెసు) శ్రీ పాల్కాయి దామోదరరెడ్డి (స్వతంత్రపార్టీ) నామినేషన్‌లు దాఖలు చేశారు.

నామినేషన్ల ఉపసంహరణకు గడువు మూడవతేది. అవసరమైతే పోలింగ్ 24 వ తేదీన జరుగుతుంది.

మహారాష్ట్రలోని చౌకిపోలో ఇచ్చే వంతవార కోటాను తగ్గించమన్నట్టు బొంబాయివార్త.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశ

మొదటిదశ అవగానే పని ప్రారంభిస్తామని శాసనసభలో ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 2—

నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటిదశ నిర్మాణం పూర్తికాగానే రెండవదశ నిర్మాణం ప్రారంభం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసన సభలో నేడు తెలియజేశారు

ప్రతిపాదితమైన ఒక కాల్ అటెన్షన్ తీర్మానంపై ప్రకటన చేస్తూ, మొదటి మంజూరైన రూపంలోని శ్రీశైల పథకం అమలు చేయబడగదని, ఈ పథకాన్ని సవరించడం జరగదని ముఖ్యమంత్రి చెప్పారు.

మైసూర్ ప్రభుత్వం కొర్కెపైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు రెండవదశ నిర్మాణం శ్రీశైలం ప్రాజెక్టు ఆపు చేయబడినవని ఏ సమాచారం ఆధారంగా మైసూరు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి మైసూరు శాసనసభలో ప్రకటించారో తనకు తెలియదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రను వివరిస్తూ, ఈ ప్రాజెక్టును రెండు దశలుగా విభజించడం ఆర్థిక సౌలభ్యం కొరకేనని ఆయన తెలిపారు.

రెండవదశ నిర్మాణం వ్యయంలో గణనీయమైన భాగాన్ని మొదటిదశ నిర్మాణం కార్యక్రమంలోనే చేర్చారని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై 1954 లో అప్పుడు నందికొండ ప్రాజెక్టు అనేవారు) ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు కలిసి ఒక సంయుక్త నివేదికను తయారు చేశాయని, 590 అడుగుల ఎత్తుల డాంను నిర్మించాలని. ఈ డాంలో 525 అడుగుల నిర్మాణం మొదటి దశలో పూర్తికావాలని నివేదిక పేర్కొన్నదని ఆయన వివరం చేశారు. కుడికాల్వ పొడవు 276 మైళ్ళు వుండాలని, ఎడమ కాల్వ పొడుగు 140 మైళ్ళు వుండాలని నివేదికలో పేర్కొనబడినదని, ఈ ప్రాజెక్టువల్ల లబ్ధిపొందే ఆయకట్టు 31.33 లక్షల ఎకరాలుగా అంచనా వేయబడినదని ఆయన అన్నారు.

ప్రణాళికల సంఘానికి చెందిన ఒక సాంకేతిక సంఘం సంయుక్త నివేదికను పరిశీలించినదని, నివేదికను పూర్తిగా అంగీకరించినదని, ఆర్థిక కారణాల దృష్ట్యా మొదటి దశ నిర్మాణాన్ని మొదట చేపట్టాలని సూచించినదని ఆయన అన్నారు.

ప్రణాళికబద్ధమైన ప్రాజెక్టులపై వియమించబడిన కమిషన్ 1960 సంవత్సరంలో డాంఎత్తు 540 అడుగులు వుండాలని సూచించినదని, ఈ సూచనను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినదని చెప్పారు.

మొదటి దశక్రింద 127 మైళ్ళువుండే కుడికాల్వ, 111 మైళ్ళు వుండే ఎడమకాల్వ పూర్తి కాగలవని, 11,000 క్యూసెక్కుల నీరును విడుదల చేసేందుకు వీలుగా ఈ కాల్వల నిర్మాణం జరిగిందని, డాం ఎత్తును 590 అడుగుల మేరకుపెంచి, కాల్వల కట్టలను మరో మూడు అడుగుల ఎత్తుకు పెంచడంద్వారా 1 వేల క్యూసెక్కుల నీరును కుడి కాల్వలోను, 15 వేల క్యూసెక్కుల నీరును ఎడమ కాల్వలోను ప్రవహింపచేయవచ్చునని అన్నారు.

ప్రాజెక్టు మొదటిదశ నిర్మాణం నాలుగవ ప్రణాళిక కాలంలో పూర్తి కాగలదని ఆశించబడుతున్నదని. రెండవ దశ నిర్మాణం ప్రతిపాదనలను పంపించమని చీఫ్ ఇంజనీర్ తమ ప్రగాఢ కాంక్షను ఉభయదేశాలు పునరుద్ఘాటించాయి.

ఏయత్నాం ప్రజలపై దుర్మార్గమణ కొనసాగడంవల్ల ఉభయ దేశాలు తీవ్రవిరసనను వ్యక్తం చేశాయి, ఉత్తర ఏయత్నంపై బాంబుల దాడులను తక్షణమే నిలుపుదల చేయాలని అవి కోరాయి.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి అంతర్జాతీయ సంధిని కుదుర్చుకొనడానికి చేస్తున్న ప్రయత్నాలను ఉభయపక్షాలు హర్షించాయి.

ఈజిప్షియన్, సోవియెట్ నాయకుల మధ్య సుహృద్భావ పూర్వకమైన వాతావరణంలో సంభాషణలు జరిగాయి.

నాగజాతి వ్యక్తివద్ద ప్రేలుడు పదార్థాల స్వాధీనం

షిల్లాంగ్, ఏప్రిల్ 2— అస్సాంలోని శివసాగర్ జిల్లాలో అమ్‌గురి లాహోతి పెట్రోలు పంపుదగ్గర మారి 14వ తేదీన ప్రయాణం చేయడానికి వేచివున్న కిలివో అనే వ్యక్తివద్ద రెండుపెట్టెల పేలుడు పదార్థాలు ఉన్నట్టు కనుగొనబడ్డాయని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నిన్న శాసనసభలో తెలియజేశారు.

ఈ వ్యక్తి నాగలాండ్‌లో వి మొకోక్ టుంగ్‌కు చెందినవాడు.

ఈ రెండు పెట్టెలనిండా 327 స్టువర్ గిలాటిన్ స్టిల్ ప్యాకెట్లలోవున్న నాలుగు డిటోనేటర్లు 40 కట్టల ఫ్యూజ్ వైర్‌లు ఉన్నట్టు శ్రీ చాలిహా చెప్పారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వైలెన్ మేధీ తెచ్చిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంచేస్తూ ఈ పేలుడుపదార్థాలను బ్రతుకు పెట్టెలో సహా పట్టుకోవడం జరిగిందని అస్సాం ముఖ్యమంత్రి చెప్పారు.

శిలాలిలోవో పాటు పెట్రోలుపంపు బాంబు రేసుకూడా అరెస్టు చేయడం జరిగింది. ఈ చోటేదాడులు నాగాలతో సంబంధమున్నట్టు అనుమానించబడుతున్నది

పేలుడు పదార్థాలు పట్టుకోబడిన ఒక కేసును మోసి చేయబడిందని సంబంధిత ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి ఇంకా కొంత మంది అరెస్టు చేయబడి ఉండవని ఆయన అన్నారు.

అనంతపురంజిల్లాలో ఆహారధాన్యాల సమ్మెలు

చౌకడిపోలను ఏర్పాటు చేయడానికి కలెక్టరుకు తొమ్మిది లక్షల మంజూరు

నల్లగొండజిల్లాలో పడగళ్ళవాన బాధితులకు అదనపు సహాయం విషయమై పరిశీలనకు మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 2—

అనంతపురం జిల్లాలో ఆహారధాన్యాలను చౌకడిపోల ద్వారా సక్రమంగా సరఫరా చేయడానికి కలెక్టరుకు తొమ్మిది లక్షల రూపాయల సొమ్మును అప్పగించినట్లు నేడు అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు తెలియజేశారు.

ఇండిగా ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానాలకు సమాధానంగా మంత్రి ఈ ప్రకటన చేశారు

ఈ తీర్మానాలలో ఒకదాన్ని శ్రీ కె. అంజనరెడ్డి ప్రతిపాదించారు. రెండవ తీర్మానాన్ని శ్రీ జి. నారాయణ రెడ్డి మరియు భాస్కరరెడ్డి ప్రతిపాదించారు

శ్రీమతి భాస్కరరెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో తిండికోసం బాలురు, కుక్కలు కొట్లాడుకున్న విషాదకరమైన సంఘటనలు అనేకం జరిగాయన్నారు. పట్టణాలలోనే దొంగతనాలు హెచ్చుగా జరుగుతున్నాయని చెప్పారు.

శ్రీ అంజనరెడ్డి ఇప్పటి చౌకడిపోల ద్వారా సక్రమంగా ధాన్యం అందించాలన్నారు. అంటూరు పరిసరాలూపుంలు ఏర్పాటులో చౌకడిపోలు కావాలన్నారు

రెవిన్యూమంత్రి సక్రమంగా ఆహారధాన్యాలు సంపాదించి గైకొన్న దర్యాప్తులు వివరించారు రాష్ట్ర సమావేశంలో ఈ విషయాన్ని గురించి కలెక్టరుతో సంప్రతించగల నన్నారు

నల్గొండ జిల్లాలో పడగళ్ళవాన సహాయం

మరొక కాల్ అటెన్షన్ తీర్మానానికి రెవిన్యూమంత్రి సమాధానమిస్తూ నల్లగొండ జిల్లాలో ఇటీవలకురిసిన పడగళ్ళవాన వల్ల సంభవించిన కొన్ని ప్రాంతాలకు ప్రభుత్వం తగు సహాయాన్ని అందజేసినట్టు తెలియజేశారు.

ఈ తీర్మానాన్ని శ్రీయుతులు ఎన్. రామచంద్రారెడ్డి, ఉప్పల మల్లయ్య, బి. నరసింహారెడ్డి, వి. హెచ్. రాజేశ్వరరావు వి. గోవర్ధనరెడ్డి ప్రతిపాదించారు

నల్లగొండ తాలూకాలో దాదాపు 736 ఎకరాలు, దేవరకొండ తాలూకాలో 996 ఎకరాలు, రామన్నపేట తాలూకాలో 1172 ఎకరాలు దేవరకొండ తాలూకాలో 446 ఎకరాల పైరు నష్టమైనట్టు మంత్రి చెప్పారు.

నల్లగొండకు ఎనిమిదేసేలు, దేవరకొండకు మూడు వేలు మంజూరైనవని ఆయన అన్నారు.

శ్రీ వి. గోవర్ధన్‌రెడ్డి, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నష్టమైన ప్రతి రైతుకు అయిదువందల మొదలుకొని వెయ్యి రూపాయల వరకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

దుర్భిక్ష స్థితివల్ల కడగండ్ల పాలైన ప్రజలకు పడిగట్టు వాన గోరుచుట్టుమీద రోకటి పోటు వంటిదని వారు చెప్పారు.

కలెక్టరీలో తాము చరించగలనని మంత్రి శ్రీ రాజు అన్నారు. ప్రభుత్వం వీలైన సహాయం చేయగలదని హామీ ఇచ్చారు.

ఈ విషయమై శాసన సభ్యులతో కూడా సంప్రతింపులు జరపాలని మంత్రికి స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి సలహా ఇచ్చారు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ మార్చి 31 వ తేదీన మాటాడుతూ వ్యవసాయ ఆధునికీకరణ సాధనకోసం ప్రమాదంలో మొత్తం 42 వేల రూపాయలవరకు పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తిచేసినట్టు బొంబాయివార్త

కర్నూలు జిల్లాలో అధికారులు లేనిస్థితి

శాసనమండలిలో ప్రస్తావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 2 — కర్నూలు జిల్లాలో కలెక్టర్ మొదలుకొని సబ్ కలెక్టర్ వరకుగల ముఖ్య పాలనాధికారులెవరూ లేని పరిస్థితి "అత్యవసర ప్రజా ప్రముఖత" గిలకమంగా నిన్న శాసన మండలిలో ప్రస్తావించబడినది.

ఈ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తెస్తూ శ్రీ నీలం సంజీవ రెడ్డి సరిగా ఎన్నికల సమయంలోనే ఇలాంటి పరిస్థితి సృష్టించడం చాలా శోచనీయమన్నారు.

"కలెక్టరును బదిలీ చేశారు. ఆయన స్పెషల్ అసిస్టెంట్‌కు గుండెజబ్బు వచ్చి ఆసుపత్రిలో చేరారు జిల్లా పరిషత్ అధ్యక్షుడు మంత్రి అవదూతతో అసభ్యంగా ప్రవర్తించి అయి పోయాడు. ఉపాధ్యక్షుడు చనిపోయాడు. జిల్లాలో ఆర్. డి. ఒ. కూడా లేకుండా మునిసిపల్ కమిషనర్ లేకుండా కూడా తెలియదు ఇలాంటి పరిస్థితులలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విషయాలు ప్రభుత్వ దృష్టికి లేదా వచ్చినా ఇవి తగిన పద్ధతుల్లో పరిష్కరించకుండా పునరావృతానికి కారణాంతరాలేవైనా వున్నాయా? అని శ్రీ రామచంద్రయ్య ప్రశ్నించారు.

భర్తీయడానికి పోవడానికి కారణాంతరాలేవీ లేవని ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు

కలెక్టరును బదిలీచేయడానికి గల కారణాలు పరిపాలనా విధానానికి సంబంధించినవి కనుక తాను వివరించలేనన్నారు

కమిషనరీ పద్ధతి ఒకరిని నియమించడం నెలరోజుల నాడే జరిగిందని, తరలో ఆ పదవిలో ఎవరిని ప్రవేశిస్తారని తెలియజేశారు

ఎన్నికల మూలంగా జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుని ఎన్నికకు జరుగలేదని. ఇప్పుడు ఆ ఎన్నికకి, అధ్యక్షుని ఎన్నికకి ఒకే మాటుగా ఎన్నికలు జరుపుతామని ఆయన తెలిపారు.

మైసూరులో ఏర్పడిన సరిహద్దు వివాదాన్ని విచారణ జరుపుతున్న మహాజన్ కమిషన్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం తన వాదనల ఎజెండాను సమర్పించినట్లు బొంబాయివార్త

(6 కాలంలో తరువాయి)

వెంకట రామినాయుడు, కటారి మునినాయుడు ప్రతిపాదించిన కాలింగ్ అటెన్షన్ తీర్మానానికి మంత్రి జవాబుఇస్తూ, అగ్నిప్రమాదంలో మొత్తం 42 వేల రూపాయలవరకు నష్టమైపోయినదని. బాధితులకు నష్టపరిహారం చెల్లింపబడినదని తెలిపారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశ

మొదటిదశ అవగానే పని ప్రారంభిస్తామని శాసనసభలో ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 2—

నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటిదశ నిర్మాణం పూర్తికాగానే రెండవదశ నిర్మాణం ప్రారంభం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసన సభలో నేడు తెలియజేశారు

ప్రతిపాదితమైన ఒక కాల్ అటెన్షన్ తీర్మానంపై ప్రకటన చేస్తూ, మొదటి మంజూరైన రూపంలోని శ్రీశైల పథకం అమలు చేయబడగదని, ఈ పథకాన్ని సవరించడం జరగదని ముఖ్యమంత్రి చెప్పారు.

మైసూర్ ప్రభుత్వం కొర్కెపైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు రెండవదశ నిర్మాణం శ్రీశైలం ప్రాజెక్టు ఆపు చేయబడినవని ఏ సమాచారం ఆధారంగా మైసూరు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి మైసూరు శాసనసభలో ప్రకటించారో తనకు తెలియదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రను వివరిస్తూ, ఈ ప్రాజెక్టును రెండు దశలుగా విభజించడం ఆర్థిక సౌలభ్యం కొరకేనని ఆయన తెలిపారు.

రెండవదశ నిర్మాణం వ్యయంలో గణనీయమైన భాగాన్ని మొదటిదశ నిర్మాణం కార్యక్రమంలోనే చేర్చారని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై 1954 లో అప్పుడు నందికొండ ప్రాజెక్టు అనేవారు) ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు కలిసి ఒక సంయుక్త నివేదికను తయారు చేశాయని, 590 అడుగుల ఎత్తుల డాంను నిర్మించాలని. ఈ డాంలో 525 అడుగుల నిర్మాణం మొదటి దశలో పూర్తికావాలని నివేదిక పేర్కొన్నదని ఆయన వివరం చేశారు. కుడికాల్వ పొడవు 276 మైళ్ళు వుండాలని, ఎడమ కాల్వ పొడుగు 140 మైళ్ళు వుండాలని నివేదికలో పేర్కొనబడినదని, ఈ ప్రాజెక్టువల్ల లబ్ధిపొందే ఆయకట్టు 31.33 లక్షల ఎకరాలుగా అంచనా వేయబడినదని ఆయన అన్నారు.

ప్రణాళికల సంఘానికి చెందిన ఒక సాంకేతిక సంఘం సంయుక్త నివేదికను పరిశీలించినదని, నివేదికను పూర్తిగా అంగీకరించినదని, ఆర్థిక కారణాల దృష్ట్యా మొదటి దశ నిర్మాణాన్ని మొదట చేపట్టాలని సూచించినదని ఆయన అన్నారు.

ప్రణాళికబద్ధమైన ప్రాజెక్టులపై వియమించబడిన కమిషన్ 1960 సంవత్సరంలో డాంఎత్తు 540 అడుగులు వుండాలని సూచించినదని, ఈ సూచనను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినదని చెప్పారు.

మొదటి దశక్రింద 127 మైళ్ళువుండే కుడికాల్వ, 111 మైళ్ళు వుండే ఎడమకాల్వ పూర్తి కాగలవని, 11,000 క్యూసెక్కుల నీరును విడుదల చేసేందుకు వీలుగా ఈ కాల్వల నిర్మాణం జరిగిందని, డాం ఎత్తును 590 అడుగుల మేరకుపెంచి, కాల్వల కట్టలను మరో మూడు అడుగుల ఎత్తుకు పెంచడంద్వారా 1 వేల క్యూసెక్కుల నీరును కుడి కాల్వలోను, 15 వేల క్యూసెక్కుల నీరును ఎడమ కాల్వలోను ప్రవహింపచేయవచ్చునని అన్నారు.

ప్రాజెక్టు మొదటిదశ నిర్మాణం నాలుగవ ప్రణాళిక కాలంలో పూర్తి కాగలదని ఆశించబడుతున్నదని. రెండవ దశ నిర్మాణం ప్రతిపాదనలను పంపించమని చీఫ్ ఇంజనీర్ తమ ప్రగాఢ కాంక్షను ఉభయదేశాలు పునరుద్ఘాటించాయి.

ఏయత్నాం ప్రజలపై దుర్మార్గమణ కొనసాగడంవల్ల ఉభయ దేశాలు తీవ్రవిరసనను వ్యక్తం చేశాయి, ఉత్తర ఏయత్నంపై బాంబుల దాడులను తక్షణమే నిలుపుదల చేయాలని అవి కోరాయి.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి అంతర్జాతీయ సంధిని కుదుర్చుకొనడానికి చేస్తున్న ప్రయత్నాలను ఉభయపక్షాలు హర్షించాయి.

ఈజిప్షియన్, సోవియెట్ నాయకుల మధ్య సుహృద్భావ పూర్వకమైన వాతావరణంలో సంభాషణలు జరిగాయి.

సమత లక్ష్యసాధనకు జీవించిన మహామహుడు

డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ఢిల్లీలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ జోహార్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2—

భారత రాజ్యాంగ నిర్మాతలలో ప్రముఖుడు డాక్టర్ బాబా సాహెబ్ (బి. ఆర్.) అంబేద్కర్ విగ్రహాన్ని నేటి ఉదయం పార్లమెంటు భవనం ఆవరణలో హర్షధ్వానాల మధ్య రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు.

విలువెత్తు కంటే ఎక్కువగావున్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ప్రజలు తమ అనుదిన జీవితంలో సాంఘిక సమానత్వాన్ని పాటించాలనే విషయాన్ని ఈ విగ్రహం ఎల్లప్పుడు గుర్తుకు తెస్తుందని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు. డాక్టర్ అంబేద్కర్ సాంఘిక సమానత్వ సిద్ధాంతానికి తనజీవితం అంకితం చేశారని ఆయన అన్నారు.

రాష్ట్రపతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ఉండగా అక్కడ గుమికూడిన వేలాది హరిజనులు, కొత్తగా బౌద్ధమతం స్వీకరించిన వారు "బాబా సాహెబ్, జిందాబాద్." "బాబాసాహెబ్ జయహో" (జయమగుగాక. అని దిక్కులు పిక్కటిల్లేలాగు జయజయ ధ్వానాలు చేశారు.

ఒక చేతిలో రాజ్యాంగం ప్రతి, రెండవ చేతివేలు పార్లమెంటు భవనంపై పుటూపిస్తూ వున్న బ్రహ్మాండమైన విగ్రహాన్ని డాక్టర్ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు.

ప్రజల వద్దనుంచి లక్షరూపాయలు విరాళాలు వేరరించి ఈ విగ్రహాన్ని తయారు చేశారు బొంబాయి శిల్పి శ్రీ వి. వి. వాఘ్ దీనిని తయారు చేశారు. 1949లో రాజ్యాంగ నిర్ణయ సభలో డాక్టర్ అంబేద్కర్ చేసిన హెచ్చరికను చిత్రీకరించుతూ ఈ విగ్రహం తయారు చేయబడింది.

"1950 జనవరి 26న మనకు రాజకీయ సామ్యం, ఆర్థిక సమానత్వం లభించబోతున్నది. ఈ అసమానతలను సాధ్యమైనంత త్వరలో మనము నిర్మూలించాలి. లేకపోతే అసమానత్వానికి గురిచేయబడిన వారు మనం ఇంతగా శ్రమపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామిక సౌధాన్ని కూల్చివేయగలరు"అని ఆనాడు డాక్టర్ అంబేద్కర్ అన్నారు.

డాక్టర్ అంబేద్కర్‌కు ప్రస్తుతం ఇవ్వబడిన గౌరవ స్థానం ఇంతకుపూర్వం శ్రీ మోతీలాల్ నెహ్రూకు మాత్రమే ఇవ్వబడింది. శ్రీ మోతీలాల్ విగ్రహం కూడా పార్లమెంటు భవనంలో అంబేద్కర్ విగ్రహానికి కొద్ది గజాల దూరంలో ప్రతిష్ఠించబడింది.

డాక్టర్ రాధాకృష్ణన్ తమ ప్రసంగంలో ప్రజాస్వామిక వ్యవస్థద్వారా ఎట్టి రక్తపాతం లేకుండానే సమాజంలో సమానత్వం తీసుకరావచ్చునని డాక్టర్ అంబేద్కర్ విశ్వాసమైనట్టు చెప్పారు.

భారతదేశంలో ఇటీవల జరిగిన ఘటనలు ఈ విశ్వాసాన్ని బుజువు చేస్తున్నాయని ఆయన అన్నారు

ప్రజాసామ్య పరిరక్షణకోసం జాతీయ స్వాతంత్ర్యం సమైక్యతలు కూడా డాక్టర్ అంబేద్కర్ ఆదర్శాలలోనివేనని రాష్ట్రపతి అన్నారు.

విజయవాడ అగ్నిప్రమాదాల బాధితులకు నష్టపరిహారం

అడ్డెకున్నవారికి చెల్లించామని అసెంబ్లీలో శ్రీ వి.బి. రాజు ప్రకటన: లేదని డాక్టర్ చలపతిరావు ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 2—

విజయవాడలో 1966 సంవత్సరంలో సంభవించిన అగ్నిప్రమాదాల బాధితులలో ఇళ్ళలో అద్దెకువున్న వారికి నష్టపరిహారం చెల్లింపు విషయమై నేడు శాసనసభలో రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు. కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేశారు

డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి జవాబు ఇస్తూ శ్రీ వి. బి. రాజు, అగ్నిప్రమాద బాధితులలో ఇళ్ళలో అద్దెకు వున్నవారికి నష్టపరిహారం చెల్లింపవలసిన అవసరం లేకపోయినా, ఇళ్ళ యజమానులతో సమానంగా వారికి కూడా నష్ట పరిహారం చెల్లించామని అన్నారు.

అయితే, అద్దెకువున్న వారికి కొంత మందికి నష్టపరిహారం చెల్లింపలేదని, ఎందుకంటే వారి నష్టం ఎవరూ ఇంకా పరిశీలనలో వున్నాయని, కృష్ణా జిల్లా కలెక్టరీ, రెవిన్యూ బోర్డు, ప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని మంత్రి చెప్పారు.

మంత్రి ప్రకటన నిజంకాదని శ్రీ చలపతిరావు అన్నారు, అద్దెకువున్న వారికి ఒక్క నయాపైసా కూడా నష్టపరిహారం చెల్లింపబడలేదని తెలిపారు.

ఈ విషయమై సర్వేప్రతిచేసి నిజమేమిటో కనుగొంటానని శ్రీ వి. బి. రాజు అనగా, అద్దెకు వున్నవారికి నష్టపరిహారం చెల్లింపబడలేదని ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుపుతున్నాయని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు

అద్దెకు వున్న వారిలో కొంతమందికి నష్టపరిహారం చెల్లింపబడినదని. మరి కొంతమందికి చెల్లింపబడిలేదని, ఏమైనా కానీ ఈ విషయమై దర్యాప్తు చేయిస్తానని శ్రీ వి. బి. రాజు చెప్పారు.

అంతకు ముందు శ్రీ చలపతిరావు ప్రసంగిస్తూ, అగ్ని ప్రమాద బాధితులలో ఇళ్ళ యజమానులకు మాత్రమే నష్ట పరిహారం చెల్లింపబడినదని. అద్దెకు వున్న వారికి వారు తమ సర్వస్వం అగ్ని ప్రమాదంలో కోల్పోయినప్పటికి నష్ట పరిహారం చెల్లింపబడలేదని చెప్పారు.

ఈ విషయమై సర్వేప్రతిచేసి నిజమేమిటో కనుగొంటానని శ్రీ వి. బి. రాజు అనగా,

(మిగతా 8 వ కాలంలో)

మక్కువ అగ్నిప్రమాదం

శ్రీకాకుళం జిల్లా మక్కువ గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదంపై శ్రీ ఎమ్. సాంబిరెడ్డి ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానాలకు సమాధానంగా మంత్రి ఈ ప్రకటన చేశారు

ఈ తీర్మానాలలో ఒకదాన్ని శ్రీ కె. అంజనరెడ్డి ప్రతిపాదించారు. రెండవ తీర్మానాన్ని శ్రీ జి. నారాయణ రెడ్డి మరియు భాస్కరరెడ్డి ప్రతిపాదించారు

శ్రీమతి భాస్కరరెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో తిండికోసం బాలురు, కుక్కలు కొట్లాడుకున్న విషాదకరమైన సంఘటనలు అనేకం జరిగాయన్నారు. పట్టణాలలోనే దొంగతనాలు హెచ్చుగా జరుగుతున్నాయని చెప్పారు.

శ్రీ అంజనరెడ్డి ఇప్పటి చౌకడిపోల ద్వారా సక్రమంగా ధాన్యం అందించాలన్నారు. అంటూరు పరిసరాలూపుంలు ఏర్పాటులో చౌకడిపోలు కావాలన్నారు

రెవిన్యూమంత్రి సక్రమంగా ఆహారధాన్యాలు సంపాదించి గైకొన్న దర్యాప్తులు వివరించారు రాష్ట్ర సమావేశంలో ఈ విషయాన్ని గురించి కలెక్టరుతో సంప్రతించగల నన్నారు

నల్గొండ జిల్లాలో పడగళ్ళవాన సహాయం

మరొక కాల్ అటెన్షన్ తీర్మానానికి రెవిన్యూమంత్రి సమాధానమిస్తూ నల్లగొండ జిల్లాలో ఇటీవలకురిసిన పడగళ్ళవాన వల్ల సంభవించిన కొన్ని ప్రాంతాలకు ప్రభుత్వం తగు సహాయాన్ని అందజేసినట్టు తెలియజేశారు.

ఈ తీర్మానాన్ని శ్రీయుతులు ఎన్. రామచంద్రారెడ్డి, ఉప్పల మల్లయ్య, బి. నరసింహారెడ్డి, వి. హెచ్. రాజేశ్వరరావు వి. గోవర్ధనరెడ్డి ప్రతిపాదించారు

నల్లగొండ తాలూకాలో దాదాపు 736 ఎకరాలు, దేవరకొండ తాలూకాలో 996 ఎకరాలు, రామన్నపేట తాలూకాలో 1172 ఎకరాలు దేవరకొండ తాలూకాల

పల్లెలు:బస్తీలు

ఏలూరు : రైతుల్ కూరగాయల వర్తక సంఘం ప్రెసిడెంటు శ్రీ దారపు సూర్య నారాయణ "జవహర్ స్టాల్" అనే పేరుతో కొత్త మార్కెట్టులో పెట్టిన కొట్టును ఆదివుడు శ్రీ పైండా వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు. శ్రీ శ్రీ బ్రహ్మయ్య జండా ఆవిష్కరణ చేశారు. శ్రీ వడ్లర్ల రామమోహనరావు వందన సమర్పణ చేశారు.

నూజివీడు : శ్రీ సీతారామమందిరంలో 22వ తేదీన విజయవాడ మున్సిప్ మేజిస్ట్రేట్ శ్రీ బి. సుందరలాల్ రామాయణంలో న్యాయం కావించారు. వాల్మీకి రామాయణం నుంచి వందలాది శ్లోకాలను ఆయన గానం చేశారు. స్థానిక మున్సిప్ మేజిస్ట్రేట్ శ్రీ టి. నాగరాజన్ అధ్యక్షత వహించారు. శ్రీ మారి సీతారామాంజనేయులు వందన సమర్పణం కావించారు.

ఈమని : పంచాయతీ సమితి స్టాక్ కన్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్సు సాధారణసమావేశం ఇటీవల జరిగినది. ఈ క్రింది వారిని నూతన కార్యవర్గానికి ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ పి. గోపిరెడ్డి, కార్యదర్శి: శ్రీ ఆర్. రామచంద్రం, సంయుక్త కార్యదర్శి శ్రీ జి. సుబ్బారావు, డైరెక్టర్లు: కుమారి ఎ. జ్ఞాత, ఎ. హనుమంతరావు, పి. శివరామయ్య, ఎ. బాసిరెడ్డి, డి. వెంకటేశ్వర్లు.

నంద్యాల : స్థానిక రోటరీ క్లబ్బు శ్రీ ఎం. వి. చెంగలరాయుడు శ్రేష్ఠి మొన్న మాట్లాడుతూ యువకులంతా పెద్దల అడుగుజాడలలో ప్రజాహిత కార్యాలను చేయువలెనని విజ్ఞప్తి చేశారు. పిల్లల డాక్టరావిభద్రుడు ప్రోత్సహించడానికై ఇటీవల మహోన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్బు తరపున కొన్ని దిక్షనిరీలను పంచారు. శ్రీ కాళ్ళ వల్లి వీరయ్య వందన సమర్పణం గావించారు.

భీమవరం : ఇక్కడకు అయిదు మైళ్ళ దూరాన వున్న మహదేవపట్నంలో శ్రీ వేగేశన వెంకట సోమరాజు దంపతులు లక్ష వత్తుల వ్రతం చేసిన సందర్భంగా మొన్న సుమారు 50 మంది పండితులకు, పురోహితులకు సన్మానం చేసి దుశ్శాలువలు మొదలయిన వాటి బహుకరించారు. ఈ సందర్భంలో అన్న ప్రదానం కూడ జరిగినది.

కాకినాడ : పురప్రముఖులు, ఆంధ్ర బ్యాంకు డైరెక్టరు రొట్టేరియన్ రేపాక సత్యనారాయణమూర్తి తమ వెంకటరత్నపురంలో నూతనంగా నిర్మించిన భవనంలో 22 వ తేదీ ఉదయం గృహప్రవేశ మహోత్సవం జరుపుకున్నారు. ఉదయం ఉత్సవానికి, రాత్రి విందుకు బంధువులు, అధికారులు, అనధికారులు ప్రముఖులు అనేకులు హాజరయారు.

తెనాలి : గుంటూరు జిల్లా వయోజన విద్యా ఉమెన్ టీచర్స్ అసోసియేషన్ ఈనెల 19 తేదీన స్థానిక ఇక్కడి శ్రీ కొలచలేమ సీతారామయ్య అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది వారిని నూతన కార్యవర్గానికి ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ నందిరాజు అప్పారావు, ఉపాధ్యక్షులు: శ్రీ దారపాటి సాంబిరెడ్డి, కోశాధికారి రామచంద్రరావు. ప్రధాన కార్యదర్శి: దేశగోయిన వీరాస్వామి సంయుక్త కార్యదర్శులు: భీమరాజు నారాయణరావు, ఎస్ వజీర్ సాహెబ్ కోశాధికారి: శ్రీ కోరెసు బహ్మణ్యం సహాయదాసు వధూ వెంకటరత్నమ్మ మాణిక్యారావు: మరి 21మంది సభ్యులు.

* * *

స్థానిక ఐ సి కల్చరల్ రిక్రియేషన్ సెంటర్ దసరా వార్షికోత్సవం మొన్న జరిగింది. ఈ క్రింది వారిని నూతన కార్యవర్గానికి ఎన్నుకొన్నారు అధ్యక్షులు శ్రీ ఎం. వి. వాడ్కిం, ఉపాధ్యక్షులు: శ్రీ కె. కోటేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ ఎస్. ఎస్. ఆర్. మూర్తి, కోశాధికారి: ఎ. వి. సుబ్రహ్మణ్యరావు వాణి కలచల్ ఆర్గనైజర్ లలిత సంగీత కచేరీ కారు.

విశాఖ : గోపాలపట్నం చందు సమాజిక సేవా సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగినది. శ్రీ పి. అప్పలనరసింహం ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయారు. ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: శ్రీయుతులు జి. అప్పారావు ఉపాధ్యక్షులు, పి. ఎ పద్మనాభశాస్త్రి కార్యదర్శి, కె. అప్పారావు కోశాధికారి, మరి ఎనిమిదుగురు సభ్యులు.

హిందూపురం : పరిగి లో ఉపాధ్యాయ సంఘం సమావేశం ఇటీవల శ్రీ అశ్వర్థ నారాయణరావు అధ్యక్షతన జరిగినది. కొడిగేనహళ్ళి సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ కె. అర్. రంగనాయకులు సమితి సంఘపు కృషిని వివరించారు ఈ క్రిందివారిని నూతన సంవత్సరం టి. ఎ. వెంకట్ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు: శ్రీ కె. ప్రకాశం, ఉపాధ్యక్షులు శ్రీ వి వెంకటరావు కార్యదర్శి: శ్రీ ఎ. ఎ రంగాచారి, సహాయ కార్యదర్శి: శ్రీ యుతులు శ్రీ ఎం. ఎల్ నారాయణశాస్త్రి. సభ్యులు ఆర్. వి. రాఘవేంద్రరావు, ఎం. నారాయణరావు, కె. వి వి కృష్ణానందం, కె శంకరప్ప, ఎ. సత్తార్, ఎ శ్రీమతి ఉన్నూరమ్మ.

గోపాలపురం : రాష్ట్ర ఎస్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు మొన్న ఇక్కడ ఉపన్యసించారు. రాష్ట్ర భవనానికి రు 5668 లను బ్లాకు ఎస్ జి ఓ. ల తరపున శ్రీ . రామారావు శ్రీరాములకు ఇచ్చారు ఎం. వెంకటేశ్వర్లు వందన సమర్పణచేశారు.

కొయ్యలగూడెం : ఆంధ్ర ప్రదేశ్ ఏ. జి. ఓ. సంఘం ప్రెసిడెంటు శ్రీ ఎ. శ్రీరాములు వచ్చిన సందర్భంగా. జిల్లా సంఘం ప్రెసిడెంటు శ్రీ కె. బాసిరాజు అధ్యక్షతను మొన్న ఇక్కడ సభ జరిగినది. రాష్ట్ర ఎస్.జి.ఓ.ల సంఘం భవన నిర్మాణానికి కొయ్యలగూడెం బ్లాకు సంఘంవారు మూడువందల రూపాయలను శ్రీ రాములకు ఇచ్చారు. సంఘం అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వందనసమర్పణతో సభ ముగిసినది.

తాడేపల్లిగూడెం : ఇటీవల ఇక్కడి అమెరికన్ బ్రాఫెర్ శ్రీ దిక్ బ్రహ్మన్ అవతార్ మెహర్ బాబా గురించి ప్రసంగించారు. సభకు శ్రీ ఇ. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. స్థానిక మున్సిప్ మాజిస్ట్రేటు శ్రీ ఇ. ఎల్. భగీరథరావు ప్రభృతులు కూడా మాట్లాడారు.

వీరవల్లి : కృష్ణాజిలా వీరవల్లి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. జాన్ సత్యయ్య భార్య శ్రీమతి కమలాబాయి 24 వ తేదీన మృతి చెందారు. ఈమె స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తూన్నారు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సంఘాన్ని బృందంవారు సమావేశమై ఆమె మృతికి సంతాపం వెలిబుచ్చి మౌనం పాటించారు.

నరసరావుపేట: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు స్థానిక ఎస్.ఎస్.ఎన్. కళాశాల కమిటి ఉపాధ్యక్షులు శ్రీ కె. కోటేశ్వరరావు ద్వితీయ పుత్రుడు చిరంజీవి మల్లయ్య 28వ తేదీ రాత్రి 12 గంటలకు విజయవాడలో మరణించారు. ఇక్కడికి తీసుకొనివచ్చి మరుసటి దినం అంత్యక్రియలు జరిపారు. పట్టణంలోని పెదలు, ప్రముఖులు అనేకమంది శ్రీ రామారావు తరుపున తాకుం వెళ్లదించి, పరామర్శించారు.

దేవరాపల్లి : మొన్న ఇక్కడి హైస్కూలులో ఎన్. జి. ఓ. ల సమావేశం జరిగినది. సభకు విశాఖ జిల్లా ఎన్ జి. ఓ. ల అధ్యక్షులు శ్రీ ఎస్. వి. జగన్నాథరావు అధ్యక్షత వహించారు. దేవరాపల్లి ఎన్ జి. ఓ. ల సంఘం అధ్యక్షులుగా శ్రీ పి. వెంకటేశ్వర్లు కార్యదర్శిగా శ్రీ పి. నరసింహమూర్తి కోశాధికారిగా శ్రీ ఇ అదెయ్య ఏకగ్రీవంగా ఎన్నికయారు చోడవరం తాలూకా దేవరాపల్లిలో పబ్లిక్ వర్కేర్సు కో ఆపరేటివ్ సొసైటీ నెలకొల్పడానికి తీర్మానించారు. బోర్డు అఫ్ డైరెక్టర్లుగా శ్రీయుతులు జి వి. ఎస్ ఎస్ వర్మ, సాదిరావు కె నాగభూషణరావు, బాసిరాజు, నరసింగరావు, అప్పారావు తదితరులు ఎన్నికయారు

వేసవిలో మంచినీటి సరఫరాపట్ల శ్రద్ధ

పంచాయతీలు వహించవలెనని పెద్దాపురంలో మంత్రి శ్రీ తోట రామస్వామి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, ఏప్రిల్ 2— ప్రజలకు మంచినీటిని సరఫరా చేసే విషయంలో ముఖ్యంగా ఈ వేసవిలో పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధవహించవలెనని రాష్ట్ర పంచాయతీ రాజ్య మంత్రి శ్రీ తోట రామస్వామి మొన్న ఇక్కడ హెచ్చరించారు.

కాలేజి స్థాపన విషయం ఆయన ప్రస్తావిస్తూ, పెద్దాపురంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి కళాశాలను ప్రారంభించవలెనంటే కళాశాల భవన నిర్మాణానికు స్థలం కొనుగోలుకై ప్రజలనుంచి రెండు లక్షల రూపాయలు విరాళాలు లభిస్తేనే, స్థానిక మహారాజే ఇచ్చి నీయమ్ము ధర్మసత్రం నిధినుంచి మూడు లక్షల రూపాయల కేటాయింపు జరుగుతుందన్నారు.

పెద్దాపురం పంచాయతీ సమితి కార్యాలయంలో సమితికు చేసిన సత్కారం సభలో మంత్రి శ్రీ రామస్వామి ప్రసంగిస్తూ రెండు మైళ్ళ దూరంలో గల పెద్దాపురం, సామర్కోట జంట పట్టణాలు తలుచుకొంటే ఈ మాత్రం డబ్బును తేలికగా వసూలు చేయగలవన్నారు.

పెద్దాపురం సమితి ప్రెసిడెంటు శ్రీవంతం నాగారావు సభకు అధ్యక్షత వహించారు. వి డి ఓ శ్రీ బడేటి గోపాలరావు సమితి అభివృద్ధి కార్యక్రమాలను మంత్రికి వివరించారు

పంచాయతీ రాజ్ మంత్రి పనిచేస్తూ, గ్రామాలలో ని రోడు చెరువులు వంటి పనులను సర్పంచులు నిర్వహించలేకపోతే, డిప్రిడుమెంటులో వాటినివిస్వహించే బాధ్యత ఎవరిదిత్యమే సీ కరించవలసి వస్తుందని హెచ్చరించారు. అనేక గ్రామాలలో లంబాలు రావడం లేదనో, మరేకారణంచేతో ఎనుకు స్తంభించి పోతున్నటు లేదా మందకొడిగా జరుగుతున్నట్టు ఫిర్యాదులు అందుతున్నాయని శ్రీ రామస్వామి అన్నారు.

తూర్పుగోదావరిజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎన్. బి. పి. ఓ. కె సత్యనారాయణరావు. వైస్ చైర్మన్ శ్రీ కందుకూరి సూర్యనారాయణకు జిల్లాపరిషత్తుకార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సి హెచ్. శేషారావు ప్రభృతులు మంత్రి పర్యటనలో పాల్గొన్నారు

జాతీయ కార్మిక సంఘం తన నివేదికను 1969 డిసెంబరు నాటికి అందజేయగలనని భావిస్తున్నట్టు మార్చి 31 వ తేదీన రాజ్యసభలో కార్మికమంత్రి శ్రీ జై సుఖ్‌లాల్ హాథీ తెలియజేశారు

విజయవాడలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న శ్రీ ఏ ఎఫ్ త్యాగరాజు

సాంస్కృతిక కార్యక్రమాల ప్రాధాన్యత

విజయవాడ పాలిటెక్నిక్‌లో శ్రీ ఎ. ఎఫ్. త్యాగరాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 2 — కాలేజీలో విద్యార్థులు వెళ్లే ప్రతివిద్యార్థి తీరికసమయంలో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన సమావేశంలో నోబుల్ కాలేజ ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎఫ్. త్యాగరాజు తెలియచేశారు

విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 21 వ వార్షికోత్సవం శ్రీ త్యాగరాజు అధ్యక్షతన జరిగింది

కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జేసు దాస్ దేవిడ్ ముఖ్య అతిథి స్వాగతం చప్పి ఈ సంవత్సరం ఇంజనీరింగ్ ఎ ఎం. సి. ఇ. డిప్లమో కోర్సు అభ్యసించడానికి వార్డు లైము తరగతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రాష్ట్రంలో ఈ ఒక్క సంస్థలోనే అట్టి తరగతుల నిర్వహణ కొనసాగుతుందని తెలియచేశారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కోటేశ్వరరావు నివేదికను సమర్పిస్తూ ఈ సంవత్సరం నుంచి కాలేజి మ్యాగజైను నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు

జూనియర్ విద్యార్థుల తరపున శ్రీ డి. జగన్నాథరావు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు చెప్పారు.

సీనియరు విద్యార్థుల తరపున శ్రీ యస. కృష్ణారావు జూనియర్ విద్యార్థులకు సామాధాన మిచ్చారు.

శ్రీ త్యాగరాజు ప్రసంగిస్తూ విద్యార్థులు కళాశాల వీడినతరువాత సత్సంప్రదాయాలను పాటించాలని, సత్ ప్రవర్తనతో మెలిగాలని ఆశ తెలియ చేశారు.

కాలేజిలో అభ్యసించిన విద్య ప్రపంచానికి, దేశానికి వినియోగపడేటు చూడాలని ఆయన కోరారు.

తీరిక సమయంలో లలితకళలకు ప్రాధాన్యమిచ్చి అభివృద్ధిపరచేందుకు ప్రయత్నించాలని అన్నారు

అటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు శ్రీమతి త్యాగరాజు బహుమతులు అందజేశారు.

సభాన తరం సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు నిర్వహించారు.

గన్నవరం సమితిలో పౌష్టికాహార పథకం

అమలుపరచిన గ్రామాలలో అపూర్వమైన ఫలితాల సాధన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు ఏప్రిల్ 2— కృష్ణాజిల్లా గన్నవరం పంచాయతి సమితి చెందిన బుద్ధవరం, పెదఅవుపల్లి, పొట్టిపాడు, అంపాపురం వీరవల్లి గ్రామాలలో పౌష్టిక ఆహార కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు జరుపుతున్నారు వీటి అమలుకు 686 మంది మహిళలు స్వచ్ఛందంగా కృషి చేస్తున్నారు వారిని అయిదు మహిళా మండలులుగా ఏర్పాటు చేశారు.

"యూనిసెఫ్" వారు సరఫరా చేసిన కూరగాయ విత్తనాలను పాఠశాలల తోటలలో పెంచి తోటలలో నాటి ప్రయోగాత్మక పరిశీలనలోనే ఆశించిన ఫలితాలు పొందారు.

గన్నవరం సమితిలో అయిదు మహిళా మండలుల భవనాల నిర్మాణాలు జరుగనున్నాయి. ఒక్కొక్క భవనం 3,750 రూపాయల అంచనాతో ప్రారంభం కానున్నాయి.

పౌష్టిక ఆహార కార్యక్రమం క్రింద మత్స్యపరిశ్రమ అభివృద్ధికి చిక్కవరం బ్రహ్మలింగం జరుగుతోంది 16 200 చేప పిల్లలను పెంచుతున్నారు. మరి 40 వేల చేపపిల్లలను అదేమడుగులో వదిలనున్నారు

ఈ పథకం క్రింద కేటాయించిన 8 100 రూపాయలలో ఆర్థిక సంవత్సర అంతానికి 3,700 రూపాయలను ఖర్చు చేస్తారు.

కోళ్ళ పెంపకానికి మంజూరైన 7.500 రూపాయలలో కోళ్ళగూళ్ళు తయారు కార్యక్రమాలకు 6.570 రూపాయలు. 11 పుంజులు. వంచపెట్టల కొనుగోలుకు వెయ్యి రూపాయలను ఖరు పెట్టారు. కోళ్లు, గ్రుడ్డు కోడిపిల్లలను అమ్మగా 5,217 రూపాయల ఆదాయం లభించినది

మత్స్య పరిశ్రమాభివృద్ధికి 8,100 రూపాయలను కేటాయించగా అందులో ఎనిమిది వేలను ఖర్చుపెట్టారు చేపదూవుల త్రవ్వకానికి రు 12 వేలు కేటాయించగా 10,700 లను ఖర్చు పెట్టారు. వ తళాలల తోటలకు రు 11,955 లకుగాను 10 235 రూపాయలు వ్యయం అయింది.

సమితిలోని సర్పంచులు, మహిళామండలుల సభ్యులు, సమితిసిబ్బంది సమితి అధ్యక్షులు డాక్టర్ పి.ఎల్ రాయుడు, బ్లాక్ డెవలెప్‌మెంట్ ఆఫీసరు శ్రీ జి ఎస్ భరతపతిరావుల నిర్విరామమైన ఆదర్శకృషి ఫలితంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి ఆరంభించిన దానికంటే అధికంగా అపూర్వమైన, ఉపయుక్తమైన ఫలితాలను పొంది ప్రజలకు వచ్చాయి.

కుటుంబనియంత్రణ కార్యక్రమాలకు స్త్రీల సహకారం

అవసరమని అమంచర్లలో శ్రీమతి దమయంతి విజ్ఞప్తి

నెల్లూరు, ఏప్రిల్ 2 — దేశంలో అభివృద్ధికార్యక్రమాల నిర్వహణలో స్త్రీలు ప్రధానపాత్ర వహించవలసి వున్నదని నెల్లూరు జిల్లా కుటుంబనియంత్రణ గౌరవ నాయకురాలు శ్రీమతి రేబాల దమయంతీదేవి పేర్కొన్నారు. వెంకటాచలం పంచాయతీ సమితిలోని అమంచర్ల గ్రామంవద్ద గ్రామ లక్ష్మీ కిరణ కిరణాలకి ప్రారంభోత్సవం చేస్తూ ఆమె పైవిషయాన్ని చెప్పారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ ఆర్ దశరథ రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

జనాభా పెరుగుదల నుంచి దేశాన్ని రక్షించడానికై కుటుంబ నియంత్రణ కార్యక్రమం విజయవంత మవడానికి సహకరించవలసిందిగా శ్రీమతి దమయంతి దేవి స్త్రీలకు విజ్ఞప్తి చేశారు.

ప్రణాళికా కార్యక్రమాలలో పాల్గొనవలసిన అవసరం కలదని పౌరసంబంధాల అధికారి శ్రీ ఎం. చంద్రశేఖర్ వివరించారు. దేశంలో శ్రీ సంక్షేమ కార్యక్రమాలను గురించి జిల్లా సంక్షేమ అధికారి కె. అనసూయ వివరించారు.

మహిళా మండల నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి దమయంతీదేవి బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ ఇ. బాబూరావు వందన సమర్పణ చేశారు.

కుందేరు భూములకు పన్నులక

పైరులు కుళ్లిపోతున్నవైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి.)

చీరాల, ఏప్రిల్ 2— ఇటీవల కురిసిన అకాల వర్షాలవల్ల చీరాల ప్రాంతంలోవున్న కుందేరు భూములు సుమారు 15 వందల ఎకరాలు నీట మునిగిపోయి వేసినపైర్లు యావత్తు కుళ్ళిపోయాయి.

రొంపేసు, పెటపాలెం స్ట్రెయిట్ కాట్ కాలువను కుందేరులో కలిపేచోట వరదనీరు భూములపై పడకుండా ఎలాంటి రక్షణ ఏర్పాట్లుచేయని కారణంగా, వరదనీరు యావత్తు కుందేరు భూములపై రోజులతరబడిగా నిలచి వుండిపోతున్నది.

ఈ ప్రాంతంనుంచి ఎన్ని విజ్ఞప్తులు ప్రభుత్వానికి అందచేసినా ఇంతవరకు ఎలాంటి చర్యలుగైకొనలేదు గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ భూములలో ఎంటలు లేవు అంతకుముందు నాలుగు వేల ఖరీదు చేసు ఎకరం భూమి ఈనాడు వెయ్యి రూపాయలకు దిగిపోయింది. అయినా కొనేవారులేరు.

ఇప్పటికైన ప్రభుత్వం వెను వెంటనే మురుగు పారుదల సౌకర్యం కల్పించి రెండు వేల ఎకరాల కుందేరు మాగాణి పొలాలకు రక్షణ కల్పించి అధికాహారోత్పత్తికి ప్రభుత్వం తోడ్పడగలదని రైతులు ఆశిస్తున్నారు.

వెంకటగిరిలో కాలేజి స్థాపనకు సన్నాహాలు

ప్రముఖులతో కమిటీ ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి వెంకటగిరి, ఏప్రిల్ 1—

వచ్చే జులై నుంచి ఇక్కడ ఆర్ట్స్ సైన్స్ కాలేజిని ప్రారంభించడానికి చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి.

వెంకటగిరి ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటీవారు ఇటీవల సమావేశమై ఈ విషయానికు తీర్మానించారు. ఈ సంస్థవారు కాలేజీ స్థాపనకు రెండు లక్షల రూపాయల నిధిని సేకరించడానికి కృషిని ప్రారంభించారు. వెంకటగిరి తాలూకా ప్రజలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి తమ సంపూర్ణ సహకారమిస్తున్నారు.

వెంకటగిరి తాలూకా ఆర్థిక, విద్యారంగాలలో వెనుకబడివున్న మెట్ట ప్రాంతం. తాలూకాలో కళాశాల లేనందున ప్రతి సంవత్సరం విద్యార్థులు అనేక ఇబ్బందులకులోనై ఇతర ప్రదేశాలకు పోవలసి వస్తున్నది. అనేకమంది వెంకటగిరిలో కాలేజీ లేనందున తమ పిల్లలను కాలేజీలకు పంపలేకపోతున్నారు.

ఈ సంస్థకు గవర్నింగు కౌన్సిల్ సభ్యులుగా ఈక్రింది వారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: శ్రీయుతులు జి వి. నరసింహారావు, జి. దశరథరామయ్య, ఎం. హరనాథ్, పి సత్యనారాయణ జెట్టి, ఎం. వెంకటస్వామి, జి సీతారామయ్య, బి. రామదాసు టి. ప్రసాద్, వి వెంకట్రామయ్య, బి. సుబ్బరాయలు. ప్రత్యేక గౌరవ సభ్యులుగా ఈక్రింది వారిని కోరడానికి తీర్మానించారు పేట్రన్: శ్రీ వెంకటగిరి కుమారరాజా శ్రీ వి. జి కె. యాచేంద్ర. సలహాదారు: శ్రీ కె. వి. నారాయణరావు విజిటర్లు: శాసనసభ్యులు శ్రీ జి. వెంకటసుబ్బయ్య, శాసనమండలి సభ్యులు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి, ప్రాంతం సభ్యులు శ్రీ పి. దాస్

ఇందుకు ప్రభుత్వం, శ్రీ వెంకటేశ్వర ప్రాథమిక విద్యాలయం నుంచి అవసరమైన అనుమతులు పొంది వచ్చే జులైనుంచి కళాశాలను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

"వడగండ్ల వర్షం వల్ల 150 పశువులు, ఎనిమిది వందల కోళ్ళు చనిపోయాయి. ఏడు వందల ఎకరాల మామిడి 140 ఎకరాల జీడి, 17 ఎకరాల మిరియం, 130 ఎకరాల పొగాకుతోటలు ధ్వంసమై రైతాంగానికు మునుపెన్నడూ జరగని ఘోరమైన నష్టం వాటిల్లినది సుమారు మూడు వందల ఇండ్లు నాశనమయ్యాయి

"ప్రభుత్వం వెంటనే రైతులు తిరిగి ఇళ్ళు, పశువుల కొట్టాలను నిర్మించుకోవడానికి, తోటల పెంపకానికు తగు ధనాన్ని గ్రాంటు రూపంలో వడ్డీలేకుండా అప్పులు మంజూరు చేయవలసి న్నది, వడగళ్ళవెబ్బలకు గాయపడిన పశువుల చికిత్సకై ఈ ప్రాంతానికి పశువుల వైద్యనిపుణులను పంపవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను."

చింతలపూడి వద్ద వడగండ్ల వర్షం

నష్టపోయిన రైతులకు అప్పులకై విజ్ఞాపన

ఏలూరు, ఏప్రిల్ 2— చింతలపూడి తాలూకాలో ఇటీవల పడిన వడగళ్ళ వర్షంవల్ల నష్టపోయిన రైతులకు తక్షణ సహాయంగా అప్పులు మంజూరు చేయవలసిని ప్రభుత్వాన్ని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ కార్యదర్శి శ్రీ అన్నే వెంకటేశ్వరరావు ప్రకటించారు శ్రీ వెంకటేశ్వరరావు తమ ప్రకటనలో ఈ కింది విధంగా విజ్ఞప్తి చేశారు:

"చింతలపూడి తాలూకాలో ముఖ్యంగా జట్టాయిగూడెం, సీతానగరం శివాడి రంగాపురం గ్రామాలలో ఈ నెల 18 వ తేదీన అపూర్వంగా పెద్దమొత్తాన వడగండ్ల వర్షం పడినది. ఈ వడగళ్ళు కొన్నిచోట్ల ఆడుగు నుంచి నాలుగు అడుగుల ఎత్తువరకు మంచు గడ్డలవలె పేరుకుపోయాయి

"ఈ వడగళ్ళవల్ల పొలాలలోని మిర్చి కళ్ళాలు కొట్టుకొని పోయి వాగులో కలిసిపోయాయి. మిర్చి పంట బాగా పండి కాయలున్న తోటలు ధ్వంసమైపోయాయి, పొగాకు ఎండిళ్ళు తడిసి వడగళ్ళ దెబ్బలకు నాశనమైపోయాయి పొగాకు మందెలు కూడా తడిసి పోయాయి. జీడి, మామిడి పంటలు కూడా పూర్తిగా ధ్వంసమయాయి. చాల చెట్లు కూలి పోయాయి. ఈ నష్టం రెండు లక్షల రూపాయల వరకు వుండుందని రైతాంగం అంచనా వేస్తున్నారు

"వడగండ్ల వర్షం వల్ల 150 పశువులు, ఎనిమిది వందల కోళ్ళు చనిపోయాయి. ఏడు వందల ఎకరాల మామిడి 140 ఎకరాల జీడి, 17 ఎకరాల మిరియం, 130 ఎకరాల పొగాకుతోటలు ధ్వంసమై రైతాంగానికు మునుపెన్నడూ జరగని ఘోరమైన నష్టం వాటిల్లినది సుమారు మూడు వందల ఇండ్లు నాశనమయ్యాయి

"ప్రభుత్వం వెంటనే రైతులు తిరిగి ఇళ్ళు, పశువుల కొట్టాలను నిర్మించుకోవడానికి, తోటల పెంపకానికు తగు ధనాన్ని గ్రాంటు రూపంలో వడ్డీలేకుండా అప్పులు మంజూరు చేయవలసి న్నది, వడగళ్ళవెబ్బలకు గాయపడిన పశువుల చికిత్సకై ఈ ప్రాంతానికి పశువుల వైద్యనిపుణులను పంపవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను."

పోర్టు సంస్థ విభాగం అధిపతిచే కొత్తపాడు గ్రామ పరిపాలన సందర్శన

ఏలూరు, ఏప్రిల్ 2— ఇండియాలో పోర్టు పర్యవేక్షణ సంస్థ విభాగం అధిపతి డాక్టర్ రైలివెస్టర్, శ్రీయుతులు బి. ఆర్. వెంకట్రామ్, జి. సత్యనారాయణరాజు, ఎం రామిరెడ్డి, పాకేజి కార్యక్రమాల అధికారులతో కలసి తణుకు సమీపాన గల కొత్తపాడు గ్రామంలో బి ఆర్. 8 వరిధాన్యం రెండు పంట పండే ప్రాంతాన్ని సందర్శించారు పంట పరిస్థితిని గురించి అయన సంతృప్తిని వెల్లడించారు. వ్యవసాయం బాగా చేస్తున్నందుకు అయన రైతులను మెచ్చుకున్నారు.

అధిక రాలుబడిగల పంటలను గురించి ఎరువుల వంపకం. అప్పుల మంజూరు విషయాలను డాక్టర్ వెస్టర్ రైతులతో చర్చించారు

మైసూరు నాలవ శాసనసభ మొదటి సమావేశం మే రెండవ తేదీకి వాయిదా పడింది.

"అభినవ సహదేవ"
డా॥ యేటేళ్ళ శ్రీరాములుగారి
అనుభవ పశువైద్య చింతామణి
300 పేజీలు వెల రు. 12 లు.
పశువుల పాలిట కల్ప వృక్షము.
పశువ్యాధులకు అన్ని రకాల మందులు మా వద్ద దొరుకును
కోళ్ళ పరిశ్రమ వెల రు. 3.00
పిరంజీవి పాలఉత్పత్తికి పొదుపు రు. 3.00
సహదేవ పశువైద్య ఫార్మసీ,
మారిసి పేట, తెనాలి.

రామరాజుపాలెంలో యువకుని హత్యకేసు

నలుగురు ముద్దాయిలకు మూడేండ్ల కఠిన శిక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఏప్రిల్ 2—ఇక్కడకు నాలుగు మైళ్ళ దూరాన గల రామరాజుపాలెంలో బందరుకు చెందిన ఉప్పిబొండు, వడ్డీ వ్యాపారి మాకర్ల వెంకటేశ్వరరావు (28) అనే యువకుని గత సంవత్సరం ఆగస్టు పదవ తేదీ రాత్రి హత్య చేశారు.

ముచ్చు వెంకట కృష్ణారావు, వర్రారామారావు, కతారి నాగేశ్వరరావు, సోమన సోములు అనే సోమమ్మలను ముద్దాయిలు గావించి బందరు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. నాగయ చౌదరి, రాజరు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎన్ రెడ్డి సహాయంతో అరెస్టు చేశారు.

జిల్లా అదనపు సెషన్స్ జడ్జి శ్రీ ఎం.వి. ఆర్. భట్టు కేసును విచారించి 411 ఐ.పి.సి. కింద నిన్న తీర్పుచెప్పుతూ ఒక్కొక్కరికి మూడు సంవత్సరాలు కఠిన శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం చనిపోయిన మాకర్ల వెంకటేశ్వరరావును ముద్దాయిలు బాకు పున్న అప్పును ఇస్తామని రామరాజుపాలెం పిలిచి ఘర్షణ పడి హత్య చేశారట

రామరాజుపాలెం కాలువలో ఆగస్టు 23వ తేదీన మొండెం మాత్రం దొరికినది. తల చొరకలేదు

ప్రాసిక్యూషన్ తరపున 16 మంది సాక్షులను విచారించారు.

ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ జి. ఎస్. ప్రకాశరావు ముద్దాయిల తరపున శ్రీ చిట్టా రామశేషయ్య వాదించారు.

విద్యాలయాల వార్షికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరాబాద్, ఏప్రిల్ 2 — స్థానిక ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మార్చి 27వ తేదీన తాలూకా మేజిస్ట్రేట్ శ్రీ దొరపల్లి ఎత్తాకావిష్కరణ గావించారు. ఎన్. పి. సి స్కౌట్సు ఎత్తాకు వందనం చేశారు వి

విమానాలద్వారా ఖనిజసంపద సర్వే

మేలుంచి అమలు జరిగే పథకంలో ఆంధ్రకు ప్రాధాన్యం

హైదరాబాద్‌లో కేంద్రమంత్రి శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 2 — ఖనిజ సంపదను కనుగొనడానికి విమాన ద్వారా సర్వే జరిపే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీలనే చేపట్టినదని, అమెరికా సహాయంతో నాలుగున్నర కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ సర్వే జరుగుతుందని కేంద్ర ఉక్కు గనులు లోహాల శాఖ మంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి తెలియచేశారు.

ఈ సర్వే పథకం అమలులో ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ మీద కు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని, ఈ ఏడాది మేలో ఈ పథకం అమలు ప్రారంభం అవుతుందని ఖనిజ సంపదాభివృద్ధి రాష్ట్ర మంత్రి ప్రథమ సమావేశానికి ప్రారంభోపన్యాసం చేస్తూ శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

ఈ సమావేశానికి కేంద్ర ప్రభుత్వం అధికారులు, జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా లాంటి సంస్థల అధికారులు; పరిశ్రమల సంఘం, ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.

సమావేశానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు. ఖనిజ సంపదాభివృద్ధి అత్యావసరమని, సత్వరంగా ఫలితాలను సాధించే కమిత్తం కేంద్రం, రాష్ట్రాల సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరచాలని శ్రీ గురుమూర్తి చెప్పారు.

వైమానిక దళానికి రాష్ట్రపతి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 — భారత వైమానిక దళం 35వ వైమానిక దళ వార్షికోత్సవ సందర్భంలో వైమానిక దళ అధికారులకు, బృందికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, రక్షణ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ శుభాకాంక్షలు పంపించారు.

భారత సైన్యాధ్యక్షుడు జనరల్ పి. పి. కుమార మంగళం, నౌకాదళాధిపతి వైస్ ఎడిరల్ ఎ. కె. చటర్జీ కూడా ఈ సందర్భంలో చీఫ్ ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్‌కి తమ శుభాకాంక్షలను అందజేశారు.

అన్నాదొరైకి కృష్ణమీనన్ కృతజ్ఞత

మద్రాసు, ఏప్రిల్ 2 — గత జనరల్ ఎన్నికలలో డి. యం. కె. పార్టీ తనకు ఇచ్చిన సహకారానికి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ శ్రీ అన్నాదురైకి కృతజ్ఞతల తెలియచేశారని తెలుస్తున్నది. అదేవిధంగా ఈశాన్య రాష్ట్రాలలో కనీసం ఉప ఎన్నికలలో కూడ తిరిగి తనకు సహాయం చేయవలసిందిగా శ్రీ మీనన్ అభ్యర్థించారు.

స్వతంత్రపార్టీ సంస్థాపకుడు శ్రీ రాజగోపాలాచారి కూడ విస్తృత సాయం కోరుతూ శ్రీ మీనన్ కలుసుకొని అరగంటసేపు మాట్లాడారు.

వెంకటాచలం సమీపంలో లారీ ప్రమాదం

నెల్లూరు, ఏప్రిల్ 2 — వెంకటాచలం సమీపంలో ఎదమట్టి తీసుకొని వస్తున్న లారీ కడచిన బుధవారం చెట్టును గుద్దుకున్నందు వల్ల క్లీనర్ వెంటనే మృతిచెందగా, నలుగురు కూలీలు, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు.

నెల్లూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్చిన తరువాత కూలీలో ఒకరు మరణించారు. డ్రైవరు పరిస్థితి రెండవ వైపున కూర్చున్నక్లీనరు నిర్దేశమత్తులో వున్నప్పుడు ఈ ప్రమాదం సంభవించినట్లు చెప్పబడుతున్నది. కూలీలు లారీ టాపుపై కూర్చున్నట్లుగా తెలుస్తుంది.

...ఇప్పుడు కలపండి
టినోపాల్
బాల్చీడు బట్టల కోసం
ఒక పేకెట్!

టినోపాల్ అన్నిటికన్న అధికంగా తెలుపు చేయును

మామూలుగా ఒక బాల్చీడు బట్టలు ఉతకండి. అయితే అఖరిసారి జాడించేటప్పుడు మాత్రం ఒక పేకెట్ టినోపాల్ వేయండి. మీ తెల్లని బట్టలు తళతళా మెరుస్తాయి. చీరెలు, దుప్పట్లు, షర్టులు, దోతీలు ప్రతీ దానికీ అదనపు తెల్లదనం వస్తుంది.

టినోపాలు శాస్త్రీయ వైట్‌నర్ — బట్టలకు ఏవిధంగానూ చెరపుచేయదు. అల్యూమినియం పాయిల్ పేకెట్ టినోపాల్ యొక్క నాణ్యతకు రక్షణ కలిగిస్తుంది. తేమ తగలకుండా కాపాడుతుంది.

నేడే టినోపాల్ వారి చూడండి! ఒక పేకెట్‌తో ఒక బాల్చీడు బట్టలు తెల్లనౌతాయి, ధర కూడా తక్కువ.

25 గ్రాముల పేకెట్‌లో కూడా లభిస్తుంది

టినోపాల్. జె. ఆర్. గైగి
ఎస్. ఎ., బాల్, స్విట్జర్‌లాండ్ వారి రిజిస్టర్డు ట్రేడ్ మార్కు

మహ్మద్ గైగి లిమిటెడ్ పి. ఓ. బాక్స్ 865, బొంబాయి-1. బి. ఆర్

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada · Editor: Narla Venkateswara Rao

తైచుంగ్-8 వరికంటే దీన్నికూడా తరాలపాటు వరి పరిశోధన సంస్థవారు తైచుంగ్ నేటివ్-1 రకంతోపాటు సరఫరా చేయగా మైసూరు తదితర రాష్ట్రాలలో ప్రయోగాత్మకంగా పండిస్తున్నారు

ఫొటో-రావు

సంకర మొక్కజొన్న

(2 వ పేజీ తరువాయి)

నీటితో కడిగి ఎండబెట్టాలి. చేతులను సబ్బుతో బాగా కడుక్కోవాలి. ఆ తరాతి ఏ పనిచేసినా ఏ కారణముమీదనున్నా ఈ మందు అతి అవసరమైనది. గాని జాగ్రత్తగా వుండాలని మరొకసారి హెచ్చరిస్తూ, కారణము తెలుసుకుని పురుగుల నిరోధకానికి ఈ ప్రయత్నాన్ని కలుపుగోలుచేయవలసిందిగా కోరుతున్నాం.

జనవరి మొదటివారం ప్రాంతంలో నాటిన మొక్కజొన్న-అది, మన మొక్కలు చామరములు ఈనుతున్నాయి. మగ మొక్కలు వరుసలో చామరములను ఏమార్చి కంకిలో దగకుండా-వాటిని భిన్నంగా కాపాడుకుంటూ రావాలి. ఇక అడ వరుసలలో మొక్కలు నుండి బయటపడే చామరములను పూర్తిగా తీసివేయాలి. ఈ చామరములను ఎలా తీసివేయాలి యిదివరకు వివరించాం. ఇక కనుతెలియకవాడు మీ ప్రాంతీయ సీడ్ ప్రొడక్షన్ అసిస్టెంటు సహాయంతో నేర్చుకొనండి. ఈ చామరాలను తీయడంలో గమనించవలసిన ముఖ్య జాగ్రత్తలు ఏవంటే:

(1) చామరం బయటపడిన తరాత, వాటి పుప్పొడి రేణువులు వ్రేలయి అందుండి పుప్పొడి బయల్వెడికి ముందే చామరాలను తీసివేయాలి.

(2) తీసివేసే సమయంలో చామరమును మూలమే పూర్తిగా తీయాలి. కాని దాని నుంచి పున్న మొక్క ఆకును ఏమాత్రం చామరంతోపాటు లాగివేయకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఈమధ్య డాక్టర్ ప్రేమన్ (సంకర వృద్ధి కార్యక్రమంలో అత్యంతానుభవం కలిగిన మనిషి) ఫొండేషను సంస్థ పున రైస్ కోల్-ఆర్డినేటరు)గా చామరాలను తొలగిస్తున్నప్పుడు కొన్ని మొక్కజొన్న పట్లను ఎరిగి వారు. వారు గమనించిందేమంటే దాన్ని లాగినప్పుడు వారు హడావుడిగా ఆశ్రద్ధగా మూలంగా చామరమంతా పూర్తిగా రాక, చామరంలోని అడుగున వున్న ఒకటి రెండు ఆకులు కూడా అంటిపెట్టుకొని వస్తున్నాయి. అంటే ఆకులు పూర్తిగా రాకపోతే ఆ మొక్కలో పుప్పొడి రేణువులు వేసి, వీరు పెడుతున్నట్టయితే కనీసం కొన్ని విత్తనాలు అయినా లభ్యమవుతుంది. కాబట్టి విత్తనోత్పత్తిలో పాల్గొనే రైతులు ఈ విధంగా చేయగోర్తాం.

కోడు తెగులు తెచ్చే పురుగుల నివారణ

నాశనం చేయడానికిగాను మీరు ఎకరానికు మూడు మూడు కిలోల ఎండ్రిన్ రవ్వను చిన్నచిన్న మూటలుగా కట్టి నీటిలో ముంచిగే పట్టు అక్కడక్కడా ఎడవేసినట్టయితే మేలు కలుగుతుంది. ఒక వేళ లిండేనురవ్వ లభ్యం కాకపోతే పరిధియానుగానీ, ఫోలిడాలు గానీ ఒకటిన్నర 40 గ్యాలన్ల నీటిలో కలిపి, పైరుపై పిచికారీ చేయాలి.

అసీరియా మ్యుబెడ పేరుపెనగ పైరు అన్నిచోటా ఒక్కసారి పెరిగి వస్తున్నది. కాని ఒత్తుగా నాటితే ఎకరాకు ఎక్కువ విత్తనం చలినచోట, మొక్క కాండములు విస్తరించడానికి అవకాశంలేక అవి పైకి పెరగడంచే, పూలు సునాయాసంగా నేలకంటి దిగిపోవుట కవకాశం లేకుండా పోతున్నది అప్పుడు ఒక్కొక్క మొక్కనుంచి కొద్దికాయలు మాత్రమే లభ్యం కాగలవనే భయం కలుగుతున్నది. ఈ రకపు పేరుపెనగను చాలపలుచనగా విత్తాలనీ మున్ముందే అనేకమార్లు హెచ్చరించాం. అయినా కొంతమంది అమలు జరపలేదని మామూలు పేరుపెనగ వలెనే ఒత్తుగానే విత్తినాను, తత్ఫలితంగా వారి కిప్పుడు తెలియవస్తున్నది. తాము తప్పు చేసినామని తప్పొప్పుల మాట అటుంచండి ఒత్తుగా నాటిన చేనులలోని పైరుపై "దీక తొక్కిడి" చేసినట్టయితే- పూతమీదపుళ్ళు రెమ్మలు నేల దగ్గరకు రాగా పూడలు నేలకంటి దిగిపోవడానికి అవకాశం వుంది ఇందుకు మేదరతడికను పైరుపై వేసి పైన ఒక ప్రక్కనుంచి మరొక ప్రక్కకు లాగవలె. ఆ తరవాత దానిని లేవనెత్తి మరల కొత్త ప్రదేశంపై వేసి నటవలె ఈ విధంగా తడికతొక్కిడి చేసిన తర్వాత పేరుపెనగ పైరుకు నీరు కట్టాలి.

— నేషనల్ సీడ్స్ కార్పొరేషన్.

కరువు కాటకాలకు గోవధ కారణమా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 — ఇటీవలి కరువు సంవత్సరాలు అనావృష్టి కరవు కాటకాలకు గోవులను వధించడమే కారణమని లోకసభలో మొన్న ఒక కాంగ్రెసు సభ్యుడు అన్నారు.

మన దేశంలో గోవులను వధించడం కొనసాగితే అనావృష్టి కరవు కాటకాలు తప్పవని ఆయన అన్నారు. వర్షమే టలో రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడుతూ సేఠ్ గోవిందదాసు పైవిధంగా చేశారు.

బీహారు దుర్భిక్షానికి కారణం హరిజనులపట్ల జరుగుతున్న అన్యాయమని గాంధీ చెప్పిన పద్యాన్ని ఈ సందర్భంలో శ్రీ సేఠ్ గోవిందదాస్ జ్ఞప్తికి తెచ్చారు.

విశాఖపట్నం అసెంబ్లీ స్థానం ఉపఎన్నిక

సిటిజెన్స్ ఫ్రంట్ అభ్యర్థిగా శ్రీ విజయ కుమార్

("ఆంధ్రజ్యోతి" విలేకరి).

విశాఖపట్నం, ఏప్రిల్ 2 — విశాఖపట్నం అసెంబ్లీ వియోగక వర్గానికి జరిగే ఉప ఎన్నికలో అభ్యర్థిగా శ్రీవై. విజయకుమారిని సిటి జెన్స్ ఫ్రంట్ నిలబెట్టింది.

శ్రీ విజయ కుమార్ మితవాద కమ్యూనిస్టుపార్టీకి చెందిన వాడైనప్పటికీ ఆయన ఇండి పెండెంట్ అభ్యర్థిగా తన నామినేషన్ దాఖలు చేస్తారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నిక జరుగుతున్నది.

గత ఎన్నికలలో ఓడిపోయిన శ్రీ ఎ. వి. భానోజీరావు అర్బన్ అసెంబ్లీ వియోగవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తారు.

కొత్త అయిదు పైసల నాణెములు

త్వరలో విడుదల

కాగల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 — కొత్త అయిదు పైసల నాణాలు త్వరలో ప్రభుత్వం విడుదల చేయనున్నది. ఈ నాణెములు బయటపడితే పావాటికన్నా చాలా తేలికగా వుంటాయి.

పబ్లిక్ కాల్ టెలిఫోన్ ఆఫీసులలో వుండే కాయిన్ బాక్సులనుకూడా 20 పైసలవేస్తే పనిచేసే విధంగా మార్పు చేశారు. ఆవిసేటినుంచి పని చేయడం ప్రారంభించాయి.

ఇప్పటినుంచి లోకల్ కాల్‌కు అన్ని టెలిఫోన్ ఆఫీసులలో 20 పైసల చొప్పున వసూలుచేస్తారు.

కేరళ అసెంబ్లీలో కన్నడం మాట్లాడే ఇద్దరు సభ్యులు కాసర్‌గోడ్ సమస్యను లేవనెత్తడాన్ని వ్యతిరేకిస్తూ మార్చి 31 వ తేదీన సభ నుంచి వాకౌట్ చేసినట్టు తిరువేంద్రం వార్త.

శాసనమండలిలో వివిధ పక్షాల బలాబలాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 2 — శాసన మండలిలో వున్న ఎనిమిది కమ్యూనిస్టు సభ్యులు మూడు పార్టీలుగా వ్యవహరిస్తున్నారు. మార్క్సిస్టు పక్షంగా అయిదుగురు భారత కమ్యూనిస్టు పార్టీగా ముగ్గురు వుండగా మరొక ఇద్దరు కమ్యూనిస్టు ఐక్య సంఘంగా వున్నారు.

శాసన మండలి సభ్యులు మొత్తం 89 మందిలో 68 మంది కాంగ్రెసు కాగా నేషనల్ డెమొక్రాట్లు అయిదుగురు ఇండిపెండెంట్లు ఆరుగురు, స్వతంత్ర పార్టీ, జనసంఘ చేరి రెండుకాగా ఒక స్థానం ఖాళీగా వున్నది.

శాసన మండలి అధ్యక్షుడు శ్రీ గూటి పాటి బ్రహ్మయ్య కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేయడంతో వారు ఏ పార్టీకి చెందనివారైనారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగుల కార్యాచరణ సమితి హెచ్చరిక

రిట్రెంచ్‌మెంట్ చర్యలను నిరోధిస్తామని

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 2 — రిట్రెంచ్‌మెంట్ చర్యలకు పూనుకొంటే అవి నిరోధిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల కార్యాచరణ సమితి హెచ్చరించింది.

కార్యాచరణసమితి తరపున సీ. టి. ఓ. సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. రామలు ఒక ప్రకటనచేస్తూ, వ్యయకర్తనానికి ప్రభుత్వోద్యోగులు వ్యతిరేకులు కారని, పరిపాలనా సంస్కరణలను ధైర్యంగా ప్రవేశపెట్టకుండా నిర్బంధపరిచి రిట్రెంచ్ చేసినంత మాత్రాన పొదుపుకాదని విశదీకరించారు.

ఉద్యోగుల సంఘాలతో సంప్రతించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దయగా గైకొంటే వ్యయకర్తనే కాక పరిపాలనా వ్యవస్థలో సామర్థ్యం కూడా దిగజారుతుందని కొనిదురదృష్టవశాత్తు రాష్ట్ర ప్రభుత్వం ఈ పద్ధతిని అవలంబించడం లేదని అన్నారు.

రిట్రెంచ్‌మెంట్ ప్రతిపాదన అర్థరహితమైనదనీ, ప్రమాదకరమైనదనీ, ఉదాహరణకు 90 వేలమంది ఉద్యోగులు ఉద్యోగాలకోల్పోతారని, మరో 40 వేలమంది ఉద్యోగులకు క్రిందిదర్జాలకు "రివర్షన్లు" వస్తాయని శ్రీ శ్రీరాములు తమ ప్రకటనలో వివరించారు.

పరిపాలనా వ్యవస్థలో వ్యయకర్తనల సమస్యను సత్వరంగా అర్థం చేసుకొనాలని, సోవలిజానికి కట్టుబడిన ప్రజాస్వామిక వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న లౌకిక వ్యవస్థలో సాంఘిక లక్ష్యాన్ని ముందుంచుకొని వ్యయకర్తనాన్ని పాటించవలసి వుంటుందని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆనాలోచితంగా ప్రభుత్వం గైకొంటున్న రిట్రెంచ్‌మెంట్ చర్యవల్ల ప్రభుత్వ ఉద్యోగుల ఎనిమిదారం అధికం కాగలదని పరిపాలనలో జాప్యాలు అధికం కాగలవని, ఫలితంగా ఉత్పత్తి తగ్గి ప్రభుత్వ కార్యక్రమాలపాలు మందగించగలవని ఆయన అన్నారు.

హెచ్. ఎస్. సి. పరీక్షలు: అభ్యర్థులకు సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 2 — వచ్చే హెచ్. ఎస్. సి., హయ్యర్ సెకండరీ మల్టీ పర్పస్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టిక్కెట్లు, వారు ఏ పాఠశాలల ద్వారా తమ దరఖాస్తులు పంపారో ఆయా పాఠశాలలకు పంపబడినట్టు ప్రభుత్వ పరీక్షల కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

హాల్ టికెట్లను ఆయా పాఠశాలల నుంచి పొందవచ్చునని కూడా సూచింపబడింది. హెచ్. ఎస్. సి. హయ్యర్ సెకండరీ మల్టీ పర్పస్ స్కూల్ పరీక్షలు ఏప్రిల్ మూడవ తేదీనుంచి ప్రారంభమవుతాయి.

రాజస్థాన్‌లో మార్చి 31 వ తేదీన దేశీయ వ్యవహారాల శాఖలో మంత్రి శ్రీ వి. సి. సుక్లా ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రివర్గాల నిర్మాణంపై తాత్కాలిక నివేదికను సమర్పించే విషయమై పరిపాలన సంస్కరణల సంఘం ఇంకా ఎట్టి నిర్ణయానికి తీసికొనలేదని తెలియజేశారు.

బారాబతి రాఫిల్

(ఒరిస్సా ప్రభుత్వం వారిచే అనుమతించబడినది)

ది ఒరిస్సా ఒలింపిక్ అసోసియేషన్ అండ్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహాయార్థం జాతీయ రక్షణ నిధికి ఒరిస్సా బ్రాంచి విరాళం ఇస్తుంది.

ఎక్కువ సంఖ్యలతో, మరియూ పెద్ద మొత్తం పైకంతో గల గ్యారంటీ బహుమతులను ఈ రాఫిల్ ఇస్తుంది.

"నూతన సంవత్సరపు కానుక—1967" డ్రా



బారాబతి సమీపంలో నిలబడి వారాను ప్రారంభిస్తున్న ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్ ఎన్ సింగ్‌దేవ్ (× చే గుర్తించబడిన పై చిత్రంలో చూడవచ్చు) ఒరిస్సా హైకోర్టు రిటయిర్డ్ జడ్జి, ఉత్కళ యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ శ్రీ జి. సి. దాస్, ఒరిస్సా అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ ఆర్. కె. పాణి ఐ. పి. రిటైర్డు సివిల్ మాజిస్ట్రేటు శ్రీ ఎం. ఎన్. గుహ ఐ. ఎ. ఎస్. శ్రీ ఎస్. నందా ఐ. పి. ఎస్. రిటైర్డు శ్రీ జి. ఎన్. మహంతి ఐ. పి. ఎస్. రిటైర్డు శ్రీ లలిత్‌కుమార్ దాస్ గుప్త ఎడిటర్ శ్రీ ఆర్. సి. మహంతి, ఎడిటర్. శ్రీ శ్రీకాంత మహంతి, ఎడిటర్, కటక్ శ్రీ పరమేశ్వర దాస్‌లు డ్రా కు జడ్జీలుగా వ్యవహరించారు. ఒరిస్సా డిప్యూటీ మంత్రి శ్రీ కె. సి. పంజా, శ్రీ అబిలాష్ ఎం. ఎల్. ఎ. ఎం. ఎ. ఐ. ఎస్ ఒరిస్సా లాండు కాన్సర్వేటర్ కటక్ ఎడిషనల్ డిస్ట్రిక్ట్ మాజిస్ట్రేట్, శ్రీ మాధవ నందదాస్ ఎడిటర్, శ్రీ హెచ్. నాయక్ ఎడిటర్ చార్టర్డ్ అకౌంటెంటు మరియు భారతదేశ లోని వివిధ ప్రాంతాలకు చెందిన మా డిస్ట్రిబ్యూటర్లు మరియు చీఫ్ డిస్ట్రిబ్యూటర్లు ఈ డ్రా ఉత్సవ సమయంలో హాజరయిన ఇతర ప్రముఖ వ్యక్తులు 1967 మార్చి 19 వ తేదీన జరిగిన డ్రా నూతన సంవత్సర కానుక-1967 లో పెద్ద బహుమతులు గెలుపొందిన వారు.

టికెట్ నెం.	గెలుపొందినవారి పేరు	కలెక్టరీ పేరు
ప్రథమ బహుమతి రు. 1,10,000/-		
పి. జె 3555	నాథూ మ్ C/o మోహన్‌లాల్ గిరిధిహోటల్‌వద్ద మక్తోనియా చౌరాహాసాగర్ (మధ్యప్రదేశ్)	మోహన్‌లాల్ కుదేరియా 15, నాజిబజార్ రూన్సి (ఉత్తర ప్రదేశ్)
మూడు ద్వితీయ బహుమతులు ఒక్కొక్కటి రు. 27,500/-		
2 జెఇ-3910 జోన్-I	నెం జి/438 యు డి సి ఇక్సర్ బంద తివారి. 756 టి పి టి. సివిల్ (GREK) C/o 99 ఎ. పి. ఒ.	ఇక్సర్‌బంద్ తివారి, నెం.జి/1143 యు.డి.సి హెచ్.క్యు 778 ట్రాన్స్‌పోర్టు కంపెనీ (GRER-C/o99 ఎ పి ఒ.
2 జెఇ-2891 జోన్-II	సుల్తాన్‌బేగం C/o దౌదాలిమొల్లా, కలకూలి సర్ఘరా, కలకత్తా-24	ఎస్. ఎన్. షా (సాహు) నెం.3, ధర్మతలవీధి, కలకత్తా-13.
2 ఇ "ఎన్ 7883 జోన్-II	సత్యప్రసాద్ S/o వి. ఎన్. స్వామి, పెక్కు వెంగనెల్లూరు పి ఒ రాజపాలయంవద్ద (రామనాథపురంజిల్లా, మద్రాసు	వి ఎన్ స్వామి, బ్రాంచి పోస్టు మాస్టర్, పెక్కువెంగనెల్లూరు, పి. ఒ. రామనాథపురం జిల్లా (మద్రాసు)
మూడు తృతీయ బహుమతులు ఒక్కొక్కటి రు 13,750/-		
ఎన్. పి 6669 జోన్-I	సుబ్‌హాన్‌సేన్ S/o అజీజ్‌హాన్‌సేన్ - గడ్యాన్‌వారి-సౌదర్ బజార్. పి ఒ. జమాలపూర్-మాంఘీరు జిల్లా (బిహార్)	రాధేశ్యామ్‌కర్వ్ పి ఒ. గాజిపూర్ యు పి.
2 ఎఫ్ ఇ. 5135 జోన్ II	సుభమే సర్కార్-టోపోసి కాలరీ టోపోసి పి. ఒ. బర్ధ్వాన్-పశ్చిమ బెంగాల్	దిక్షానందదాస్, సబ్‌పోస్టుమాస్టర్, టోపోసి పి ఒ: బర్ధ్వాన్-పశ్చిమ బెంగాల్
ఎఫ్. ఇ 6487 జోన్ III	ఎస్. షణ్ముగ సుందరం. టీచర్, పెంగుంతర్ స్కూలు నాయు ఎస్ షణ్ముగ సుందరం -టీచర్-పరిపట్టి. ఎట్టాయపురం పి. ఒ. తిరునల్వేలి జిల్లా (మద్రాసు)	పెంగుంతరి స్కూల్, నాయు పరిపట్టి పి ఒ ఎట్టాయపురం, తిరునల్వేలి జిల్లా (మద్రాసు)

ఈ సందర్భంలో వచ్చిన లాభంలో దేశరక్షణ నిధికి రు 25,983/-లు ఇవ్వబడినది.

మేము ఇప్పటివరకు యిచ్చినది:

రు 1,71,285/- దేశరక్షణనిధికి (ఆంధ్ర ప్రదేశ్-అస్సాం-ఢిల్లీ-గోవా - మద్రాసు - మధ్యప్రదేశ్ - మైసూరు - ఒరిస్సా-పాండిచ్చేరి-పంజాబ్-ఉత్తరప్రదేశ్-పశ్చిమ బంగాల్ రాష్ట్ర బ్రాంచిలద్వారా).

రు 50,000/- దేశరక్షణ నిధికిగాను ప్రధానమంత్రికి ఇచ్చినది: రు 22,500/- నెహ్రూ మెమోరియల్ ఫండ్‌కు.

రు 40,000/- ఒరిస్సా క్షామ సహాయనిధికి ఒరిస్సా ముఖ్యమంత్రి సహాయనిధికి, భారత సేవక్ సమాజ్ ఒరిస్సా బ్రాంచికి మరియు ఒరిస్సా రిలీఫ్ కమిటికి.

రు 5,000/- పశ్చిమ బెంగాల్ గవర్నర్ రిలీఫ్ ఫండ్‌కు: 5,000/- ఆంధ్ర ముఖ్యమంత్రి సహాయనిధికి.

రు 5,000/- మధురై శ్రీల గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజీకి, 5,000/- బర్మా కాందిశీకుల రిలీఫ్ ఫండ్‌కు:

రు 1,000/- రామేశ్వరం, మరియు ధనుష్కోడి తుఫాను బాధితులకు సహాయనిధికి,

రు 5,000/- డాక్టర్ భువనేశ్వర్ బారువా కాన్సర్ ఇన్‌స్టిట్యూట్. గౌహతి (అస్సాం): రు 5,0000 ఇటరుల (జమ్మూ-కాశ్మీర్) అగ్నిబాధితుల సహాయార్థ జమ్మూ - కాశ్మీరు ముఖ్యమంత్రికి రు 5,000/- మైసూరు ముఖ్యమంత్రి సహాయనిధికి: మరియు రు 1,500/- వాస్కోడిగామా (గోవా) స్కూలు భవనానికి.

పాకిస్తాన్ విమానదాడులకు గురయినవారి సహాయార్థం

రు 5,000/ రాజస్థాన్ ముఖ్యమంత్రికి; రు 5,000/- పంజాబు ముఖ్యమంత్రికి; రు 5,000 జమ్మూ & కాశ్మీరు ముఖ్యమంత్రికి,

అచ్చు బహుమతి లిచ్చువారికు స్వంత చిరునామాగల స్టాంపు అంటించిన కవరును పంపించండి.

మేము ఇప్పుడు 1967 జులై "సమ్మర్ హనర్స్-1967" నమరిస్తున్నాము. రు 3,00,000/-లకుపైగా 1006 గ్యారంటీ నగదు బహుమతులతో ప్రథమ బహుమతి రు 1,10,000/-.

మూడు ద్వితీయ బహుమతులు ఒక్కొక్కటి రు 27,500/; మూడు తృతీయ బహుమతులు ఒక్కొక్కటి రు 13,750/-లు; మరియు రు 5,500/-, రు 2,750/-, రు 1100/- రు 550/-, రు 275/- రు 110/-, రు 55/-, రు 22/- విలువగల యితర బహుమతులు మొదటి బహుమతి తప్ప మిగతా బహుమతి లన్నిటిని ఇండియన్ యూనియన్‌లోని వివిధ రాష్ట్రాలను, ప్రాంతాలను మూడు జోనులుగా విభజించి మూడు యూనిట్లకు బహుమతులు పంపబడును.

నికర లాభంలో 2½% దేశరక్షణ నిధికి విరాళ మివ్వబడును

కోజింగ్ తేదీ: 15-6-1967 డ్రా తేదీ: 23-7-1967

ఒక టికెట్ రు 1/- చందా 15 టికెట్ల ఫారం ఒకటి రు 10/-

నాలుగు ఫారాలు ఒకేలాటుగా రు 36/- మీ స్థానిక డిస్ట్రిబ్యూటర్లు మరియు కలెక్టర్లు మరియు ఈ కింది సంతకం దారు నుంచి పొందండి.

వివరాకు వ్రాయండి:-

ఫోన్: కటక్: 307 & 1130

గ్రామ్: బారాబతి

బైరాబ్ చంద్రమహంతి
గౌరవ కార్యదర్శి

బారాబతి రాఫిల్ కమిటీ - కటక్ — 3. (ఒరిస్సా)